
నవభూమి
www.navabhoomi.in
5 | హైదరాబాద్ ఆదివారం 15,జూన్,2025

## ఫైర్ సేఫ్టీపై తీవ్ర నిర్లక్ష్యం

నిజామాబాద్-నవభూమి :ఇటీవల కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఓ షాపింగ్ మాల్‌లో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. అగ్ని కీలలను అదుపు చేసేందుకు అగ్నిమాపక సిబ్బంది సుమారు 40గంటల పాటు శ్రమించాల్సి వచ్చింది. దట్టమైన పొగతో చుట్టు పక్కల ప్రాంతాలవాసులు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొన్నారు. ఫైర్ సేఫ్టీ ప్రమాణాలు ఏవీ లేకపోవడంతో ఈ ప్రమాదంలో మంటలను అదుపు చేయడం కష్టతరమైంది. ఇటీవల నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఓ ఫర్నిచర్ దుకాణంలోనూ భారీ అగ్ని ప్రమాదం జరిగింది. అర్ధరాత్రి ఘటన జరగడంతో ప్రాణ నష్టం వాటిల్లలేదు. ఆస్తి నష్టం జరిగింది. సువిశాలమైన ప్రాంతంలో నిర్మాణం ఉన్నప్పటికీ ఫైర్ సేఫ్టీ ప్రమాణాలపై అనుమానాలు కలుగుతున్నాయి. ఇలాంటి ఘటనలు మధ్యాహ్నం జరిగి ఉంటే షాపింగ్ కోసం వచ్చిన వారు బయట పడడం కష్టతరమైన పనిగా చాలా మంది భావిస్తున్నారు. ఇలా ఒకటి కాదు రెండు కాదు ఏటా ఉమ్మడి జిల్లాలో చిన్నా చితక అగ్ని ప్రమాదాలు అనేకం వెలుగు చూస్తున్నాయి. కనీస నిబంధనలను వ్యాపారులు పాటించడం లేదు. తద్వారా సామాన్య ప్రజల ప్రాణాలకు ముప్పు పొంచి ఉంది. అదృష్టవశాత్తు ఇప్పటి వరకు భారీ ఎత్తున ప్రాణ నష్టం వాటిల్లకపోయినప్పటికీ హైదరాబాద్‌లో ఈ మధ్యే వెలుగు చూసిన గుల్జార్ హౌస్ ఘటనతోనైనా అగ్నిమాపక శాఖతో పాటుగా



మిగిలిన శాఖలు తక్షణం కళ్లు తెరిచి ప్రజల రక్షణ కోసం నడుం బిగించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

## గ్రామ పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించండి

### డివైఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి ఆత్మూరి శ్రీకాంత్



కాటారం,జూన్ 14 నవభూమి ప్రతినిధి: డివైఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి ఆత్మూరి శ్రీకాంత్ శనివారం రోజున మండల కేంద్రంలో మాట్లాడుతూ జయ శంకర్ భూపాలపల్లి జిల్లాలో ఉన్నటువంటి గ్రామ పంచాయతీ కార్యదర్శుల సమస్యలు రోజు రోజుకి పెరుగుతున్నాయని పేర్కొన్నాడు.గ్రామ పంచాయతీ కార్యద ర్శుల్లో ఎక్కువ శాతం మంది యువతీ యువకులే ఉన్నారని,రోజు రోజుకి రాష్ట్రంలో మారుతున్న పరిస్థితులకు అను గుణంగా వాళ్లకు సమస్యలు పెరుగుతూ,పెను ముప్పుగా మారుతున్నాయని,దీనివల్ల వారు తీవ్ర ఒత్తిళ్లకు, ఇబ్బందులకు గురవుతున్నారని అన్నాడు.అప్పులు చేసుకుంటూ ఉద్యోగాల్ని కొన సాగించే పరిస్థితి ఉందంటూ ఇప్పటివరకు కనీసం జాబ్ చార్ట్ లేకపోవడం చాలా బాధా కరమని,కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత నన్న వాళ్ల సమస్యలు పరిష్కరించ బడతాయని వాళ్ళు ఎంతో ఆశించారని,కానీ ఇప్పటి వరకు ఒత్తిళ్లు తప్పితే ఒక్క సమస్య కూడా పరిష్కరించబడలేదని ఆరోపించాడు.గ్రామ పంచాయతీలో ట్రాక్టర్లను నడిపే పరిస్థితిలో కార్యదర్శులు లేరని,తక్షణమే గ్రామ పంచాయతీ లోకి నిధులు విడుదల చేసి గ్రామపంచాయతీ కార్యదర్శులకు జాబ్ చార్ట్ వల్ల ఆర్థిక సమస్యలు తీరే విధంగా,వచ్చే విధంగా కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం పని భారాన్ని తగ్గించే విధంగా పని ఒత్తిళ్లను తగ్గిస్తూ ఉద్యోగాన్ని నిర్వహించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసు కోవాలని డిమాండ్ చేశాడు.గ్రామ పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించి వారిని కాపాడుకోవాలని సూచించాడు.లేని పక్షంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యదర్శుల సమస్యల పైన ఆందోళన కార్య క్రమాలు ఉదృతం చేస్తామని తెలిపాడు.

## దేవరుప్పులలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన





పాలకుర్తి నవభూమి జూన్ 14 :జనగామ జిల్లా దేవరుప్పుల మండలంలోని పలు గ్రామాల్లో సిఆర్ఆర్ నిధులతో అభివృద్ధి పనులకు పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ఆధ్వర్యంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.దేవరుప్పుల మండల పరిధిలోని రంభోజిగూడెం, కడవెండి, కామరెడ్డిగూడెం గ్రామాలలో సిఆర్ఆర్ నిధుల ద్వారా మంజూరైన నిధులతో సీసీ రోడ్లు,డ్రైనేజీ నిర్మాణ పనులు రంభోజిగూడెం గ్రామానికి 08 లక్షలు, కడవెండి గ్రామానికి 10 లక్షలు, కామరెడ్డిగూడెం గ్రామానికి 11 లక్షలు రూపాయలుమంజూరు అవ్వగా పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి భూమి పూజకు శంఖుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి మాట్లాడుతూ..ప్రతి గ్రామానికి తగిన మౌలిక వసతులు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. రహదారులు, మురుగు కాలువలు గ్రామ అభివృద్ధికి ప్రాతినిధ్యం వహిస్తాయి. సిఆర్ఆర్ నిధుల ద్వారా ఇవే లక్ష్యంగా ఈ పనులు చేపట్టాం. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు మా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది. పనులు నాణ్యతతో, వేగంగా పూర్తి కావాలని అధికారులను ఆదేశించారు. పాలకుర్తి నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ఆదర్శంగా తీర్చిదిద్దే దిశగా ప్రయత్నిస్తున్నాను, అని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, అధికారులు పాల్గొన్నారు. గ్రామస్థులు తమ గ్రామాల్లో అభివృద్ధి పనులు ప్రారంభమైనందుకు హర్షం వ్యక్తం చేసి ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు.

## ధరావత్ సురేష్ నాయక్‌ను పరామర్శించిన పాలకుర్తి ఎమ్మెల్యే

పాలకుర్తి నవభూమి జూన్ 14 :జనగామ జిల్లా కొడకండ్ల మండలం చెరువు ముందు తండా గ్రామానికి చెందిన కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దరావత్ సురేష్ నాయక్‌గత రెండురోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో,గాయపడి ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటుండగా,పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశశ్వినిరెడ్డి వారి ఇంటికి వెళ్లి మనోధైర్యం కల్పించి, త్వరగా కోలుకోని,ప్రజా క్షేత్రంలో తిరగాలని ఆకాక్షించారు.ఈ కార్యక్రమంలోపాలకుర్తి నియోజకవర్గ యూత్ అధ్యక్షులు ధరావత్ రాజేష్ నాయక్.సీనియర్ నాయకులు వెంకట్రామ్,గ్రామ పార్టీ అధ్యక్షులు రవి నాయక్, యూత్ నాయకులు, శ్రీ కాంత్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ నరేందర్,మహిళా నాయకులు,మచ్చ శోభ, సీనియర్‌కార్యాకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



### నిత్యావసర వస్తువులు ధరల నియంత్రణలో

# కేంద్ర ప్రభుత్వం విఫలం



**సిపిఐ జిల్లా నేత బంటు**

మిర్యాలగూడ నవభూమి జూన్ 14:- నిత్యావసర వస్తువులు ధరల నియంత్రణలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వర్లు, దామచర్ల మండల పార్ కార్యదర్శి ధీరావత్ లింగనాయక్ ఆరోపించారు. శనివారం దామరచర్ల మండల కేంద్రంలో సిపిఐ మండల మహాసభ కరపత్రాలను ఆవిష్కరించిన అనంతరం వారు మాట్లాడుతూ సిపిఐ వంద సంవత్సరాల నుండి పేద ప్రజల సమస్యల పరిష్కారం కొరకు అనేక ప్రజా పోరాటాలు నిర్వహిస్తూ ముందుకు సాగుతున్నది 100 సంవత్సరాల శత జయంతి ఉత్సవాలను సంవత్సరం పొడుగునా జరుపుకుంటూ 100 సంవత్సరాలలో సిపిఐ చేసిన పోరాటాలను, జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం మూడవసారి అధికారాంలోకి వచ్చిన తర్వాత నిత్యావసర వస్తువుల ధరలు అరికట్టడంలో ఘోరంగా విఫలమైందని వారన్నారు పేద ప్రజల సమస్యలు విస్మరించి రైతు వ్యతిరేక చట్టాలను కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొని వచ్చి కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా పనిచేసే ప్రయత్నాలు కొనసాగిస్తున్నాయన్నారు. వ్యతిరేక చట్టాల మీద రైతులు, కార్మికులను సమీకరించి సిపిఐ ఆధ్వర్యంలో ప్రజా పోరాటాలు చేయవలసిన అవసరం ఉందన్నారు. దామరచర్ల మండలంలో అనేక సమస్యలు పెండింగ్లో ఉన్నాయనీ వాటన్నిటిని యుద్ధ ప్రాతిపాదకన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూములు కబ్జాలో ఉన్న రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వాలని స్థానిక ఫ్యాక్టరీలలో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. దామరచర్ల మండల కేంద్రంలో సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేయాలని థర్మల్ ప్లాంట్ ద్వారా వచ్చే కాలుష్యాన్ని నివారించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన అన్ని హామీలను అమలు చేయాలని రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో అమలు చేయాలని ఖరీఫ్ కు రబీకి రైతుబంధు ఇవ్వాలని కోరారు. ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం స్థలాలు కొనుగోలు చేసి ఇవ్వాలని స్థలం ఉన్న వారికి అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అంశాలన్నిటి మీద సిపిఐ ఎనిమిదో మండల. మహాసభలో చర్చించి భవిష్యత్తు కార్యక్రమాన్ని రూపొందించుకొని ప్రజలను కలుపుకొని ప్రజా పోరాటాలు చేస్తామన్నారు. కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ధనావత్ శాంతి, మండల సమితి సభ్యులు పోలేపల్లి ఉదయ్, పేరుపొంగు లక్ష్మయ్య, వెంకటయ్య, మల్లయ్య పాల్గొన్నారు.

## నరేంద్రమోదీ 11ఏళ్లలో జనరంజకమైన పాలన

◆ మండికారి బాలాజీ బిజెపి రాష్ట్ర నాయకులు



కల్వకుర్తి,జూన్ 14,నవభూమిన్యూస్:-ఈ దేశంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చి 11 ఏళ్లు పూర్తయిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నటువంటి కార్యాశాల కార్యక్రమం కల్వకుర్తి మండల పరిధిలో బిజెపి పార్టీ ఆఫీసులో కల్వకుర్తి బిజెపి మండల అధ్యక్షులు మట్ట నరేష్ గౌడ్ పార్టీ పతాక ఆవిష్కరణ చేసి కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండికారి బాలాజీ రాష్ట్ర నాయకులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు.వారు మాట్లాడుతూ ఈ దేశంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన గత 11 ఏళ్లలో అన్ని రంగాల్లో అగ్రగామిగా దూసుకుపోతోందని కేవలం 11 ఏండ్లలో భారత ప్రధాని నరేంద్ర మోడీ గారి విశేష కృషి వలన జిడిపిలో నాలుగో స్థానానికి ఎగ బాకడమే కాకుండా దేశంలోని 27 కోట్ల మంది పేద ప్రజలను పేదరికం నుంచి దూరం చేసి మధ్యతరగతి ప్రజలుగా మార్చిన గొప్ప నాయకుడు మన నరేంద్ర మోడీని అన్నారు. అంతేకాకుండా ప్రపంచ దేశాలను ఉక్కిరిబిక్కిరి చేసిన కరోనా రోగానికి వ్యాక్సిన్ అందించి ప్రపంచాన్ని కాపాడిన గొప్ప నాయకుడని అన్నారు.పెహల్గాం తీవ్రవాద దాడిలో పాల్గొన్న ముష్కర మూకలకు,తీవ్రవాద అనుకూల పాకిస్తాన్ కు సరైన బుద్ధిచెప్పి ప్రపంచానికి భారతదేశ యుద్ధ శక్తిని తెలియజేశారని ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు తీసుకొచ్చి భారతదేశాన్ని విశ్వగురువుగా నిలబెట్టే ప్రయత్నంలో ముందుకు సాగుతున్నారని అన్నారు.కుల మతాలకతీతంగా తీసుకు వచ్చిన ఎన్నో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికి తీసుకుపోవాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో విమాన ప్రమాదంలో మరణించిన వారికోసం మౌనం పాటించి నివాళులు అర్పించారు. కార్యాశాల కార్యక్రమం అనంతరంనూతనంగా ఎన్నికైనటు వంటి పట్టణ కమిటీ సభ్యులను శాలువాలతో సత్కరించారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్య కృష్ణ గౌడ్ బిజెపి సీనియర్ నాయకులు బండల రామచంద్రారెడ్డి,జిల్లా కార్యదర్శి నారేడ్ల శేఖర్ రెడ్డి మాజీ మండలం అధ్యక్షులు సురేందర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, సింగల్ విండో వైస్ చైర్మన్ శ్యాంసుందర్, బిజెపి మండల ఉపాధ్యక్షుడు నోముల రవీందర్ రెడ్డి,పుట్ట మల్లేష,మండల కార్యదర్శులు పి లింగారెడ్డి,సైదులు గౌడ బిజెపి కార్యవర్గ సభ్యులు మందరాజు రెడ్డి,కరుణ రెడ్డి సురేష్ గౌడ్, కిరణ్ రెడ్డి, సంతోష్ నాయక్ బీజేవైఎం నాయకులు నాప శివసేన,బూతు అధ్యక్షులు ఆనంద్,ఆంజనేయులు,విజయ్, సాయిబాబా,పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### కష్టపడ్డ కార్యకర్తలకు పదవులు ఇవ్వాలని

# ప్రశ్నించడం తప్పా..?

◆ బానిసలకు అవమాన భారం ఏంటో తెలియదు అన్నదానికి నిదర్శనం కాంగ్రెస్ నాయకులు

◆ కష్టపడుతున్న కాంగ్రెస్ కార్యకర్తలకు పదవులు ఇమ్మని ప్రశ్నించిన పుట్ట మధుపై విమర్శలా...!





కాటారం,జూన్ 14 నవభూమి ప్రతినిధి:కాటారం మండల కేంద్రంలో శనివారం రోజున కాటారం మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన పత్రిక సమావేశంలో కాటారం మండల బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి జోడు శ్రీనివాస్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ నాయకుల యొక్క హక్కులను వారు పొందాలని వారి గురించి మాట్లాడిన పుట్ట మదన్న పట్ల అనుచితంగా మాట్లాడిన కాంగ్రెస్ నాయకులు,మీ పదవుల గురించి మీరు కూడా అడగ లేని దీనస్థితిలో బానిసలుగా ఉన్నారని, బానిసలకు అవమానం విలువ ఏంటో తెలియదని ఎద్దేవా చేశాడు.పుట్ట మధు ఎప్పుడు మాట్లాడిన మంథని నియోజకవర్గ ప్రజలతో నాకు ఉన్న సంబంధం ఓటు సంబంధం కాదని పేగు సంబంధం అని,ఆ సంబంధంలో భాగమే మీ అందరూ కష్ట పడిన నాయకులకు పదవులు రావాలని డిమాండ్ చేశారని గుర్తు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి పదవులన్నీ అలంకార ప్రాయంగానే ఉన్నాయని,పార్టీ కోసం వాళ్ళ తండ్రి నుండి ఇప్పటివరకు కష్టపడిన వారికి పదవులు రావాలని చెప్పాడే కానీ,ఎవరిని ఆయన కించ పరచలేదు అని పేర్కొన్నాడు.అంతగా మీకు పదవులను పొందడం ఇష్టం లేకుంటే ఆ పదవులను మీ సారు కుటుంబ సభ్యులకే ఇచ్చు కొని వాళ్లనే పదవులలో కూర్చోబెట్టమని మీ సారు ను వేడు కోండి అని కాంగ్రెస్ నాయకులకు హిత బోధ చేశారు.బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు రామిళ్ల కిరణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకుల ప్రెస్ మీట్ చూస్తే వారు లోలోపల కుమిలిపోతూ కూడా వారి ఎమ్మెల్యే బాధకు వచ్చి,ఏదో ఒక పదవి పొందాలని అది రావాలంటే ఇప్పుడు మాట్లాడాలని కష్టపడుతూ మాట్లాడినట్టు ఉందని అన్నాడు.అధికారం వచ్చి 15 నెలలైనా ఇప్పటి వరకు నియోజకవర్గంలోని మార్కెట్ కమిటీలను నియమించక పోవడం,అడగాలని ధైర్యం చేసిన కాంగ్రెస్ నాయకులు ఎవరూ లేరని ఒకవేళ అడుగుతే పార్టీలకు వెళ్లి ఎక్కడ వాళ్ల సారు వెళ్లి పొమ్మంటాడు అనే భయంతో మగ్గి పోతున్నారని అన్నాడు.గుర్తు తెలిసిన పుట్టా మదన్న కష్టపడిన వారందరికీ పదవులు ఇయ్యాలని డిమాండ్ చేశారని గుర్తు చేశారు.కొందరు మాట్లాడుతూ రాజ గృహ ను ముట్టడి చేస్తామని అన్నదాన్ని గుర్తు చేస్తూ వారిని ఉద్దేశిస్తూ మీరు రాజ గృహమును ముట్టడి చేయాలని స్వాగతించారు,అలా అయినా మీకు రాజ గృహ అంటే ఏంటి,అది జ్ఞానం బండా గారమని దాని వల్లనే మీ బానిసత్వం కొంత తొలిగి పోతుందని గుర్తు చేశారు.ఏక వచనం తోటి మీరు మదన్న ను ఎంపీపీ అని,జడ్పిటిసి అని మాట్లాడి నప్పుడు ఖచ్చితంగా మేము మీ నాయకుడిని దుద్దిల్ల శ్రీధర్ అని,శీను అని పిలుస్తాం అన్నాడు. ఎందుకనగా ఆయన ఎలక్షన్ అఫిడవిట్లో శ్రీధర్ అనే ఉంటుంది కావాలంటే వెళ్లి చూసుకోండి అంటూ గుర్తు చేశారు.శ్రీధర్ అని పిలవడంలో ఎలాంటి తప్పు లేదని సమర్థించుకున్నారు.తండ్రి కొడుకుల 40 సంవత్సరాల పరిపాలనలో సొంత మండలం కాటారానికి ఒక బస్టాండ్ కట్టించలేని అసమర్థుడు ఇక్కడి పాలకూలని,ఈరోజు కూడా కాటారం సెంటర్లో వర్షానికి బస్సుల కోసం ప్రజలు చిన్న పిల్లలను పట్టుకొని రోడ్లమీద నిలబడ్డారని ఇదా మీరు చేస్తున్న అభివృద్ధి అని దుయ్యబట్టారు. బిఆర్ఎస్ నాయకులు జక్కు శ్రావణ్ మాట్లాడుతూ సార్ల నుండి పనులు రావడంతో గుర్తింపు వచ్చిందని ఆగమేఘాల మీద ప్రెస్ మీట్ పెట్టి మా నాయకుడిని వలసన్న చేసి మాట్లాడాలని చూసిన కాంగ్రెస్ నాయకులకు, ఆకాశం మీద ఏదో వేయాలని చూస్తే అది మీ ముఖం మీదే పడుతుందని గుర్తు చేశారు.శ్రీను బాబు పార్టీ కోసం ఏ విధంగా కష్టపడ్డాడు ఎక్కడ ధర్నా చేశాడు ఎక్కడ ప్రజల కోసం పోరాడాడు ఎప్పుడైనా జైలుకు వెళ్లాడా ఎందుకు తమ్మునికి పదవి ఇప్పించుకున్నావని మా నాయకుడు అడిగాడు అని గుర్తు చేశాడు.మా నాయకుడు మాట్లాడింది మీకు పదవులు రావాలనే కదా, మీకు పదవులు పొందడం ఇష్టం లేకుంటే వదిలేయండి అంతే గాని మీకోసం మాట్లాడిన నాయకుడిని ఎందుకు బహిరంగంగా విమర్శిస్తారు అని అన్నాడు.మంచిగా స్వీకరిస్తే స్వీకరించండి లేదంటే వదిలేయండి మంచి చెప్పిన వారిని దూషించకండి అని సూచించారు.నాయకులు మానేం రాజబాబు మాట్లాడుతూ వెనకటికి ఏదో కన్ను లేని రాజును పొగిడి నట్టు,పదవుల కోసం సారు మెప్పుల కోసం మీకు పదవులు వస్త లేవని మేము గుర్తు చేసిన కూడా అభివృద్ధి జరుగుత లేదని ఎద్దేవా చేసినా కూడా ఇంకా మీరు మీ సార్ నే గొప్పోడని పొగుడు తున్నారని,కాటారంలో విచ్చల విడిగా ఇసుక లారీలు నడుస్తూ ప్రజల ప్రాణాలను హరిస్తున్న, బాధితుడు కాటారం మండల కేంద్ర వాసి తోట రవి కి రెండు కాళ్లు పోయిన ఏ కాంగ్రెస్ నాయకుడు ఇప్పటి వరకు పరామర్శించలేదని,ఆయన చికిత్సకు కావలసిన డబ్బులు చందాలు వేసుకొని వసూలు చేసి మరి ఊరు ప్రజలు సహాయ పడ్డారని,ఈ ప్రాంతం నుండి 24 గంటలు ఇసుకను అమ్ముకుంటున్న ఎమ్మెల్యే కుటుంబం ఎందుకు ఆదుకోవడం లేదని ప్రశ్నించాడు.అదే ధన్వాడ లో చనిపోయిన వ్యక్తికి తక్షణమే టిజిఎండిసి నుండి డబ్బులు ఇప్పించారని గారెపల్లి వాసి కి ఎందుకు ఇప్పివ్వలేదని విమర్శించారు.ఇప్పటికైనా ఈ నియోజక వర్గంలోని అభివృద్ధి పై మీ నాయకుడిని దృష్టి పెట్టమని మీ నాయకునికి ఇలా అభివృద్ధి చేయాలో మేము చెప్పినట్లు చేయమనండి,లేదా మీరైనా చెప్పండి అని సూచించారు.ఈ కార్య క్రమంలో కొండ గొర్ల వెంకటస్వామి,ఉప్పు సంతోష్, కొండపర్తి రవి, రజాకర్,పైడాకుల మహేందర్, సతీష్,సంపత్,మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## హిందూ శ్మశాన వాటిక - మచబొలారం, డివిజన్ 133లో అభివృద్ధి పనుల ప్రారంభం






అల్వాల్, నవభూమి ప్రతినిధి, జూన్ 14 :గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ డివిజన్ 133లోని మచబొలారంలోని హిందూ శ్మశాన వాటికలో ?25 లక్షల విలువైన అనేక ముఖ్యమైన అభివృద్ధి పనులు అధికారికంగా ప్రారంభించా మని కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ చెప్పారు. శనివారం శ్మశానవాటికలో మౌలిక సదుపాయాలు మరియు సౌకర్యాలను మెరుగుపరచడానికి ఈ పనులు చేపట్టమని వివరించారు.కూలిపోయిన గోడ స్థానంలో కొత్త కాంపౌండ్ వాల్ నిర్మాణంఅన్ని మండుతున్న ప్లాట్‌ఫారమ్‌ల చుట్టూ సిసి బెడ్ ఫ్లోరింగ్‌కొత్త స్టాటిక్ వాటర్ ట్యాంక్ సంస్థాపనఆస్తిక గది మరియు మహిళల టాయిలెట్లకు మరమ్మతులునేమ్‌ప్లేట్‌తో ప్రధాన ద్వారం వద్ద ఆర్చ్ నిర్మాణం ప్రాంగణంలో సాధారణ నిర్వహణ మరియు మెరుగుదల పనులు చేపట్టనున్నట్టు వివరించారు. స్మశాన ప్రాంగణంలో అశోక్ , పి. రామ్ చందర్ రెడ్డి , విజయ్ , రామ్ దాస్ , లడ్డు రెడ్డి, భీమ్, శ్రీశైలం యాదవ్, రమేష్, కొండల్ రెడ్డి, దేవేందర్, కొండయ్య, రాము, చైతన్య మరియు ఇతరులతో సహా అనేక మంది అంకితభావంతో కూడిన కమిటీ సభ్యులు సమాజ నాయకులు హాజరయ్యారు, వారి మద్దతు భాగస్వామ్యం ఎంతో ప్రశంసనీయమని జితేంద్రనాథ్ చెప్పారు.

## కౌకూర్ కింది బస్తీ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి విజ్ఞప్తి



అల్వాల్, నవభూమి ప్రతినిధి, జూన్ 14:133 డివిజన్ మచ్చ బొల్లారం కౌకూర్ కింది బస్తి వాసులు ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డిని కలిసి బస్తీలో నెలకొన్న సమస్యలను తీర్చి మౌలిక వసతులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. శనివారం బోయిన్పల్లి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కలిశారు. కౌకూర్ కింది బస్తీలో సీసీ రోడ్డు డ్రైనేజ్ వ్యవస్థ నో సరిచేయాలని వినతి పత్రం సమర్పించారు నాయకులు లక్ష్మణ్ యాదవ్ బస్తీ వాసులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన పుట్ట శైలజ





కాటారం,జూన్ 14 నవభూమి: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం లోని పలు గ్రామాలలో శుక్రవారం రోజున మంథని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ పలు గ్రామాలలో పర్యటించి అనారోగ్యంతో బాధ పడుతున్న పలు కుటుంబాలను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వివరాల్లోకి వెళితే రేగులగూడెం గ్రామ మాజీ ఎంపీటీసీ బండం రాజమణి గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధ పడుతుండగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసు కొన్నారు.అనంతరం కాటారం బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి బొల్లం రజిని అనారోగ్యంతో బాధపడుచుండగా విషయం తెలుసుకున్న పుట్ట శైలజ వారి ఇంటికి వెళ్లి పరామర్శించి,ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ధైర్యంగా ఉండాలని మనో ధైర్యాన్ని ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాటారం మండల బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి జోడు శ్రీనివాస్,బిఆర్ఎస్ పార్టీ కాటారం మండల మహిళా అధ్యక్షురాలు రత్న సౌజన్య రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు వంగల రాజేంద్ర చారి, జక్కు శ్రావణ్ కుమార్,కొండపర్తి రవి తదితరులు పాల్గొన్నారు.



వినాయక్‌నగర్-నవభూమి :నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గౌతమ్‌నగర్‌లో ఉన్న స్వధార్ హోమ్ నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక సహకారంతో రిడో అనే స్వచ్ఛంద సంస్థ స్వధార్ హోమ్‌ను నిర్వహిస్తున్నది.

## 'స్వధార్ హోం' అస్తవ్యస్తం

వివిధ నేరాలు, ఇతరత్ర సమస్యల్లో బాధితులైన మహిళలను ప్రభుత్వ సంస్థలు, న్యాయస్థానాలు స్వధార్ హోమ్‌కు పంపించి ఇక్కడ రక్షణ కల్పిస్తాయి. కానీ ఇక్కడ హోమ్‌లో మాత్రం సరైన రక్షణ ఏర్పాట్లు లేవని, నిధులను సద్వినియోగం చేయడంలేదనే ఆరోపణలు, ఫిర్యాదులు వెల్లువెత్తాయి. దీంతో 2025 జనవరిలో కలెక్టర్ చైర్మన్‌గా, పోలీస్ కమిషనర్, జిల్లా న్యాయసేవా అధికార సంస్థ, జిల్లా వెల్ఫేర్ అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్, స్వచ్ఛంద సేవ సంస్థతో మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేశారు.ఫిర్యాదుల నేపథ్యంలో నిజామాబాద్ జిల్లా న్యాయసేవా అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఉదయ్ భాస్కర్,అదనపు కలెక్టర్ అంకిత్, అదనపు డీసీపీ బస్వారెడ్డి, జిల్లా సంక్షేమ అధికారిణి రసూల్‌బీ, స్నేహ సొసైటీ సిద్ధయ్యతో కలిసి శుక్రవారం స్వధార్ హోమ్‌ను తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి, ప్రభుత్వ అనుమతి లేకుండా రెండేండ్లుగా హోమ్ నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. హోమ్‌లో ఎంత మంది బాధిత మహిళలు ఉన్నారు..ఎంత మంది ప్రవేశం పొందారనే వివరాలు సైతం లేకపోవడంతోపాటు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న ఆర్థిక నిధుల జమా ఖర్చుల లెక్కల రికార్డులు సైతం సరిగా లేవని, ప్రభుత్వ అనుమతి లేకుండా హోమ్ ఎలా నడుస్తుందని నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తంచేశారు.

## కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్ చక్కని మార్గం



**కోదాడ జూన్ 14(నవభూమి ప్రతినిధి):**దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్ చక్కటి మార్గమని కోదాడ సీనియర్ సివిల్ జడ్జి సురేష్ అన్నారు. శనివారం కోదాడ కోర్టులో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. లోక్ అదాలత్ తో కక్షిదారులకు డబ్బు,సమయం ఆదా అవుతాయి అన్నారు.రాజీ మార్గమే రాజ మార్గమని కక్షలు, పట్టింపులకు పోయి కక్షి దారులు నష్ట పోవద్దని సూచించారు. ఈ సందర్భంగా సివిల్, క్రిమినల్ కేసులతోపాటు రాజీ పడదగిన అన్ని కేసులు పరిష్కారం చేసారు. కోదాడలోని అన్ని కోర్టులలో క్రిమినల్ కేసులు 354, సివిల్ కేసులు 5, నేరం ఒప్పుకున్న కేసులు 45, బ్యాంక్ కేసులు 65 ద్వారా 56లక్షలు రూపాయలు ,జరిమాన ద్వారా 1లక్ష 90వేల రూపాయలు, కేసులు 764 ద్వారా 25వేల రూపాయలు వసూలు అయినట్లు తెలిపారు. ఇలా వివిధ రకాల కేసులు మొత్తం1233 కేసులు ఈ లోక్ అదాలత్ లో పరిష్కరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి భవ్య, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ చిత్తలూరి సత్యనారాయణ , బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రామిశెట్టి రామకృష్ణ, ఉపాధ్యక్షులు ఉయ్యాల నర్సయ్య, బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు కోదూరు వెంకటేశ్వరరావు,యడ్లపల్లి వెంకటేశ్వర్లు, హుస్సేన్, కానుగు మురళి,ఏ పీ పీ సిలివేరు వెంకటేశ్వర్లు, లోక్ అదాలత్ సభ్యులు అర్వపల్లి పవన్ కుమార్, ఆవుల మల్లికార్జున రావు, సామ నవీన్ కుమార్, గంధం కోదండపాణి, న్యాయవాదులు తమ్మినేని హనుమంత రావు, గట్ల నరసింహారావు, ఈదుల కృష్ణయ్య, శాస్త్రీ, దావీదు,బెల్లంకొండ గోవర్ధన్, శ్రీదేవి, రహీం, హేమలత,మంద వెంకటేశ్వర్లు, రియాజ్, పాషా,నాగుల్ మీరా,వివిధ బ్యాంక్ ల మేనేజర్లు, పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కనకదుర్గ ఆంకాలమ్మ పోతురాజుల దేవాలయం తృతీయ వార్షికోత్సవం



**గరిడేపల్లి-నవభూమి:**గరిడేపల్లి మండలం కోనాయి గూడెం గ్రామంలో శ్రీ కనకదుర్గ, అంకాలమ్మ, పోతురాజుల దేవాలయం తృతీయ వార్షికోత్సవం కనుల పండుగ శనివారం నిర్వహించినైనది, ఉదయం సుప్రభాత సేవ గణపతి పూజ, పుణ్యాహవాచనం, మండపారాధన, అమ్మవార్లకు శ్రీ, దుర్గ సూక్తములచే అభిషేకము పుష్పార్చన, నీరాజనం, మంత్రపుష్పం నిర్వహించనైనది ఇట్టి కార్యక్రమంలో మహిళా భక్తులు బోనాలతో దేవాలయ ప్రాంగణానికి విచ్చేసి బోనాలు మొక్కులు చెల్లించారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి దంపతులు దేవాలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు యువకులు మహిళలు పిల్లలు పాల్గొన్నారు రాయప్రోలు శ్రీరామయ్య శర్మ , అన్నంబోట్ల ప్రణయ్ కుమార్ శర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## ఆర్ఎంపీ రఫీకి రూ.10వేల సాయం



**గరిడేపల్లి-నవభూమి:**గరిడేపల్లి మండల పరిధిలోని కాల్వపల్లి గ్రామంలో గత పది సంవత్సరాలుగా ఆర్ఎంపి పని చేస్తున్న ఎస్.కె రఫీ కి రెండు కిడ్నీలు దెబ్బతినటం వలన కిడ్నీ ఆపరేషన్ చేయడం జరిగింది. పెద్ద లక్ష్మయ్య 10000 ఆర్థిక సహాయం జరిగింది ఈ కార్యక్రమంలో యల్లావుల గురుమూర్తి నాగరాజు కూడెలీ పాల్గొనారు.

## యువత స్వయంకృషితో ఎదగాలి: మాజీ జెడ్పీటిసి దశరథ్ నాయక్





**కల్వకుర్తి,జూన్ 14, నవభూమి న్యూస్:**-యువత స్వయంకృషితో ఎదగాలని కడ్తాల్ మాజీ జెడ్పిటిసి,లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ అన్నారు.యువత ఒకరిపై ఆధారపడకుండా స్వయంకృషితో ఎదిగినప్పుడే దేశం అభివృద్ధిలో పయనిస్తుందని తెలిపారు. ఉన్నత విద్యను అభ్యసించి ఉద్యోగాలు రాలేదని నిరాశ చెందకుండా తమలో ఉన్న ప్రతిభను వెలికి తీసి స్వయంకృషితో ఎదగాలని అన్నారు. శనివారం మండలంలోని సలార్పూర్ గ్రామంలో మౌనిక మహేష్ దంపతులు నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ మణికంఠ డిజిటల్ ఫోటో స్టూడియోను ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. స్వయంకృషితో వ్యాపారం ప్రారంభించిన సందర్భంగా వారిని శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సువాలిపంతు ఎంపీటీసీ ప్రియ రమేష్ మాజీ డైరెక్టర్ లాక్ అలీ మాజీ వార్డు సభ్యులు బాబా శంకర్ జగన్ నాయకులు అంజద్ నరేష్ హైదర్ జంగయ్య రమేష్ గోపాల్ కుమార్ లక్ష్మణ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్లలో అధ్వాన్నంగా బీజాపూర్ రహదారి

◆ నిత్యం ప్రమాదాలకు నిలయంగా బీజాపూర్ హైవే ◆ చేవెళ్ల కేజిఆర్ గార్డెన్ ముందు రోడ్డుపై భారీ గుంత

◆ అంబులెన్స్‌కు తప్పని తీవ్ర అంతరాయం ◆ వెంటనే అధికారులు రోడ్డు మరమ్మతులు చేపట్టాలి





**చేవెళ్ల, జూన్ 14. ( నవభూమి ):** నిత్యం ఏదో ఒకచోట ప్రమాదాలకు నిలయంగా మారిన బీజాపూర్ జాతీయ రహదారిపై భారీ గుంతలు ఏర్పడడంతో వాహనదారులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడింది. చేవెళ్ల పట్టణ కేంద్రంలోని కేజిఆర్ గార్డెన్ ముందు బీజాపూర్ హైవేపై భారీ వాహనాల రాకపోకలతో, భారీ గుంత ఏర్పడి వాహనాల రాకపోకలకు తీవ్ర తీవ్ర అంతరాయం ఏర్పడింది. వర్షాలు పడటంతో రహదారిపై గుంతలు కుంటను తలపిస్తున్నాయి. అత్యవసర పరిస్థితిలో ప్రాణభయ స్థితిలో అంబులెన్స్ కు తప్పని అంతరాయం. రోడ్డుపై గుంతలు గతుకులతో ప్రమాదకరంగా మారిన చేవెళ్లలోని బీజపూర్ హైవే. గతంలో స్థానికుల సాయంతో చేవెళ్ల ట్రాఫిక్ పోలీసులు ఈ గుంతలను పూడ్చి కొంతమేరకు ప్రమాదాలను నిల్వరించారు. కానీ భారీ వాహనాల రాకపోగాలతో మళ్ళీ ఈ ప్రదేశంలో రోడ్డు ధ్వంసమై భారీగుంత ఏర్పడి ప్రమాదానికి నిలయంగా మారింది. శనివారం రోడ్డుపై గుంతల సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రాష్ట్ర మంత్రులు, స్పీకర్ తదితరులు నిత్యం ఈ రోడ్డుపైన ప్రయాణిస్తున్నారని, నిత్యం బీజాపూర్ హైవేపై నుండే ప్రయాణిస్తున్నారని, అయినా రోడ్డు దుస్థితి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ స్పందించి భారీగుంతలతో ప్రమాదకరంగా మారిన బీజపూర్ హైవేను మరమ్మతులు చేపట్టాలని పలువురు రాజకీయ, ఉద్యమకారులు డిమాండ్ చేశారు. శనివారం ఎమ్. ఆర్.పి.ఎస్ అధ్యక్షులు టి చందురోడ్డును సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ..అత్యవసర పరిస్థితిలో నగరానికి వెళుతున్న అంబులెన్స్ కు తీవ్ర అంతరాయం కలిగిందని, దాంతో రోగి కుటింబికులు ఆందోళనకు గురయ్యారని, చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని దామరగిద్ద వార్డ్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు టి. చందు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఆర్ అండ్ బి అధికారులు రోడ్డుపై గుంతలపై మరమ్మతులు చేపట్టి ప్రమాదాలను నిలబరించాలని కోరారు.అంబులెన్స్ గుంతలతో నిండిన రోడ్డులో ప్రయాణిస్తున్న దృశ్యం. ఇటీవల కురిసిన వర్షాలకు రహదారి మరింత దెబ్బతింది. పెద్ద పెద్ద గుంతలు, మట్టితో నిండిన నీటి నిల్వలు వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగిస్తున్నాయి. అత్యవసర సమయంలో పేషెంట్‌ను ఆసుపత్రికి తీసుకెళ్లాల్సిన అంబులెన్స్ నెమ్మదిగా, జాగ్రత్తగా ముందుకు సాగాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రతి నిమిషం విలువైనదిగా ఉండే సమయంలో ఇలాంటి రోడ్డు పరిస్థితులు ప్రజల ప్రాణాలకు ప్రమాదాన్ని పెంచుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రహదారి మరమ్మత్తులు, డ్రైనేజ్ వ్యవస్థను మెరుగుపర్చాలని ప్రజలు అధికారులను డిమాండ్ చేస్తున్నారు. వర్షాకాలంలో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారే అవకాశం ఉంది. అధికారులు వెంటనే రోడ్డు మరమ్మతులు చేపట్టాలి.

# జర్నలిస్టుల సమస్యలపై నిరంతర పోరాటం

◆ టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవపున్నయ్య





**జన్నారం, నవభూమి :**-జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాడేది టీడబ్ల్యూజేఎఫ్ సంఘం మాత్రమేనని ఆ సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి బి బసవపున్నయ్య అన్నారు. శనివారం మంచిర్యాల జిల్లా మూడవ మహాసభల్లో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా బసవపున్నయ్య మాట్లాడుతూ జర్నలిస్టుల కనీస సమస్యలను ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని విమర్శించారు. కొత్త సంవత్సరం వచ్చి ఆరు నెలలు కావస్తున్న అక్రీడిటేషన్ కార్డులకు ఇంకా స్టికర్లు వేస్తూ కాలం వెళ్ళదీస్తున్నారని అన్నారు. పేరుకు హెల్త్ కార్డులు ఇచ్చారని, అవి పనిచేయడం లేదని చెప్పారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు తదితర సమస్యలపై సంఘం అవిశ్రాంత ఉద్యమాలు చేస్తున్నదని గుర్తు చేశారు. ప్రస్తుతం జర్నలిస్టులు దయనీయ పరిస్థితుల్లో ఉన్నారని అభిప్రాయపడ్డారు. అలాగే చిన్న పత్రికల పరిస్థితి మరీ దారుణంగా ఉందని వివరించారు. సంఘ సభ్యుల%శీ%దరూ కూడా ఐక్యమత్యంగా ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం మరింత జాప్యం చేయడం తగదని, దీర్ఘకాళికంగా పెండింగ్ లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని బి బసవ పున్నయ్య డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తున్నా..జర్నలిస్టుల సమస్యలను ఇంత వరకు పరిష్కరించలేదని అన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ జాప్యాన్ని నిరసిస్తూ, సమస్యలపై సమిష్టి పోరాటానికి జర్నలిస్టులు సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యవర్గ ఉపాధ్యక్షులు రాజశేఖర్, రాష్ట్ర కార్యదర్శి చంద్రశేఖర్, పాల్గొన్నారు.మంచిర్యాల జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక.తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ %ఔజీఖీ% మంచిర్యాల జిల్లా మూడవ మహాసభ వేంపల్లిలోని మంచిర్యాల గార్డెన్స్ లో శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడిగె బసవపున్నయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజశేఖర్, కార్యదర్శి చంద్రశేఖర్ హాజరై నూతన కమిటీని ప్రకటించారు. నూతన కమిటీని ఏకగ్రీవ తీర్మానం ప్రవేశపెట్టగా సభ్యులందరూ ఆమోదించి కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా తోట్ల మల్లేష్ యాదవ్, కార్యదర్శిగా చింతకింది మధుసూదన్ ఆంధ్రప్రభ, ఉపాధ్యక్షులుగా చుంచు చందు వార్త, అరికిల్ల జీవన్ బాబు బీసీఎన్ న్యూస్ ఛానల్, గొర్రె లక్ష్మణ్ ఎస్ఎల్ఎన్ న్యూస్ ఛానల్, సంయుక్త కార్యదర్శులుగా బుద్దె రవికుమార్ వార్త, ఇప్ప రాజ్ కుమార్ శెనార్తి మీడియా, కోశాధికారిగా క్యాతం రాజేష్ వార్త, జాతీయ కౌన్సిల్ సభ్యులుగా ముత్యం వెంకటస్వామి విజయ క్రాంతి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా గోపతి సత్తయ్య వార్త, మేకల ప్రభాకర్ మన తెలంగాణ, ఆవిడపు వెంకటేష్ నవతెలంగాణ, సభ్యులుగా ఎం శేఖర్ శెనార్తి తెలంగాణ, జాడి వెంకటయ్య నవతెలంగాణ, నేరెళ్ల సంతోష్ గౌడ్ నేటి ధాత్రి, కే రామాచారి నవభూమి సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు నూతన కమిటీని శాలువాతో ఘనంగా సన్మానించారు.

## నలుగురికి నలుగురిని ప్రభుత్వ డాక్టర్లుగా, అధికారీగా తీర్చి దిద్దిన తండ్రి గులాం సుభాని

### పితృ దినోత్సవం సందర్భంగా రిటైర్డ్ డిప్యూటీ తహశీల్దార్ సుభాని జీవితంపై ప్రత్యేకం

**మిర్యాలగూడ నవభూమి జూన్ 14:-** తన సంతానంలో నలుగురికి నలుగురిగా ప్రభుత్వ డాక్టర్లు, ఉద్యోగులుగా తీర్చి దిద్దిన తండ్రి గులాం సుభాని. వినయం, శ్రద్ధ, సమర్పణ అనే మూడు అక్షరాలే ఆయన జీవనమూల్యాలు.గులాం సుభానీ బాధ్యతాయుత ప్రభుత్వ సేవకుడిగా, ఆదర్శ తండ్రి, విలువల నిష్ఠతో కూడిన వ్యక్తిత్వం, మృదుత్వ స్వభావం మానవతావాదంతో ఎదిగారు.జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా ప్రారంభమైన ప్రభుత్వ సేవా ప్రయాణం, ఆర్ఐ , డిప్యూటీ తహశీల్దార్ గా ప్రజల గుండెల్లో స్థానం సంపాదించి, ఉత్తమ ప్రభుత్వ ఉద్యోగిగా పలు సార్లు అవార్డును కూడా అందుకున్నారు.సరళమైన జీవితం, స్పష్టమైన ధ్యేయం, శుద్ధమైన సేవాభావంతో తన ఉద్యోగాన్ని ధర్మంగా నిలిపారు.కుటుంబ జీవితం ఆదర్శప్రాయమే.మహమూదా బేగంతో కలసి,విద్యా విలువలతో కట్టుకున్న కుటుంబం. నలుగురి సంతానంలో ముగ్గురైనలతీఫ్, మొయీద్, వసీమా తబస్సుంను ప్రభుత్వ వైద్యులుగా,ఫరీద్ వంటి ప్రభుత్వ సేవకుని రూపంలో తన సంస్కారాన్ని చూపించారు.తనలాగే, తన నలుగురు సంతానం కూడా ప్రజల కోసం నిస్వార్థంగా సేవచేసే విధంగా ప్రేరేపించి తీర్చిదిద్దారు.ఆయన జీవితం ఒక సందేశం బాధ్యత అంటే ఏమిటో చూపించిన బోధకుడు, నిజాయితీతో జీవించగల పరిపూర్ణ పురుషుడు,తన పిల్లలకు ప్రేరణ, సమాజానికి ఆదర్శంగా నిలిచారు.



## గంజాయి రహిత మండలంగా తీర్చిదిద్దడమే లక్ష్యం


### పెన్ పహాడ్.ఎస్ఐ కస్తాల గోపికృష్ణ

### 500 గ్రాముల గంజాయి పట్టివేత

**పెన్‌పహాడ్ ప్రతినిధి జూన్ 14( నవభూమి ) :**మోటారు సైకిల్ల పైన గంజాయి తీసుకొని వెళ్తున్న ఐదుగురు వ్యక్తులను పెన్ పహాడ్ మండలం ఆనంతారం క్రాస్ రోడ్డు వద్ద అరెస్టు చేసినట్టు సూర్యాపేట డిఎస్పి ప్రసన్నకుమార్ తెలిపారు. శనివారం డి ఎస్పీ కార్యలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో సి ఐ రాజశేఖర్,ఎస్ ఐ గోపి కృష్ణల తొ కలిసి డి ఎస్పీ వివరాలు వెళ్ళడించారు.శనివారం ఉదయం పెన్ పహాడ్ పోలీస్ స్టేషన్ పరిధి లోని అనంతారం క్రాస్ రోడ్డు వద్ద ఎస్ ఐ గోపి కృష్ణ ఆధ్వర్యంలో తన సిబ్బందితో పాటు వాహనలు తనికీ చేస్తుండగా నేరస్థులు తమ ఐదు మోటార్ సైకిల్ లలో ఒక్కొక్కరు 100 గ్రాముల గంజాయిని మొత్తం 500 గ్రాముల గంజాయిని పెట్టుకొని దురాజ్ పల్లి గుట్టలలో వెళ్తుండగా మార్గమధ్యలో అనంతారం క్రాస్ రోడ్డు వద్దకు రాగానే వాహన తనికి చేస్తున్న పోలీస్ వారిని చూసి అనుమానాస్పదంగా వెళ్తుండగా ఐదుగురిని పోలీస్ వారు పట్టు బడి చేసి వారి వద్ద నుండి 500 గ్రాముల గంజాయి, 5 బైక్ లు 3 సెల్ ఫోన్ లు స్వాదీన పర్చుకోవడం జరిగిందన్నారు.ఇట్టి గంజాయిని బొమ్మకంటి గోపి మరియు పేరం శ్రీకాంత్ లు గత కొన్ని నెలల క్రితం ఒరిస్సా సరిహద్దుల లో గుర్తు తెలియని వారి వద్ద కొనుక్కొని దాచుకున్నారని తెలిపారు. పట్టుబడిన వారిలో మాచారం గ్రామానికి చెందిన బొమ్మకంటి గోపి, పేరం శ్రీకాంత్, పేరం శివ, పెన్ పహాడ్ గ్రామనికి చెందిన ఇంద్ర వెల్లి జీవన్ కుమార్, నారాయణ గూడెం నకు చెందిన పరసనబోయన రమేష్ లు ఉన్నారు. డీఎస్పీ మాట్లాడుతూ మత్తు పదార్థం అయినాగంజాయి సేవించడం, సరఫరా చేయడం మరియు కలిగి ఉండడం చట్టరీత్యా నేరం అట్టి వ్యక్తులపై చట్టపరమైన తీసుకుంటామన్నారు.



## ఎల్ఓసి మంజూరు చేపించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి,జూన్ 14,నవభూమిన్యూస్:**-కల్వకుర్తి నియోజకవర్గంలోని సరికొండ గ్రామానికి చెందిన సలేంద్ర శశికళ అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి తెలియజేయగానే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో మాట్లాడి మెరుగైన ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదేశించారు.ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు 1,50,000/- రూపాయలు మంజూరు చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో శతాబ్ది టౌన్షిప్ చైర్మన్ తలకొండపల్లి మండల కాంగ్రెస్ నాయకులు కాసు శ్రీనివాస్ రెడ్డి,సురేందర్ రెడ్డి,రఘుపతి యాదవ్ మరియు వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.

## జీడిపల్లితండా గ్రామపంచాయతీలో గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్ల పంపిణీ



**కల్వకుర్తి,జూన్ 14,నవభూమిన్యూస్:**-కల్వకుర్తి మండలంలోని జీడిపల్లి తండా గ్రామపంచాయతీలో గల కుర్మిద్ద తండాలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ సహకారంతో గ్రామంలోని గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్లని పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు హనుమంత్ నాయక్,రాము నాయక్, లక్ష్మణ్ నాయక్,పులియ నాయక్,సేవ్య నాయక్,శక్రు నాయక్, కమలమ్మ, శాంతి,సరోజా,శోభా,ఆశ వర్కర్లు,గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## 7వ వార్డులో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసిన మాజీ సర్పంచ్ బ్భంగి ఆనంద్ కుమార్





**కల్వకుర్తి,జూన్ 14,నవభూమి,న్యూస్:-** మున్సిపాలిటీలోని 7వ వార్డులో హనుమాన్ నగర్, గాజులవాడ, అంబేద్కర్ నగర్, కాలనీలలో కల్వకుర్తి నియోజకవర్గ లిశాసన సభ్యులు కశిరెడ్డి నారాయణరెడ్డిసహకారంతో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కావడం జరిగింది.ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు శనివారం ఉదయం బృంగి ఆనంద్ కుమార్ చేతుల మీదుగా భూమి పూజ కార్యక్రమంనిర్వహించడం జరిగింది.ఏడవ వార్డులో 17మంది నిరుపేద కుటుంబాలకు ఇండ్లు మంజూరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పది మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇండ్ల నిర్మాణ కార్యక్రమానికి భూమి పూజ చేసి ముగ్గు పోయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ శ్రీలత,ఇందిరమ్మ కమిటీ సభ్యురాలు జ్యోతి, మాజీ కౌన్సిలర్ గోరటి శ్రీనివాసులు మాజీ కౌన్సిలర్స్ లక్ష్మీ చిన్నరామిరెడ్డి, నేరటి చిన్న, బాలునాయక్, బృంగి ప్రవీణ్, వర్కాల భాస్కర్ రెడ్డి, మబ్బు సాయిలు, చంద్రకాంత్ రెడ్డి, జమ్ముల శ్రీకాంత్, రావుల శ్రీనివాసులు, రేష్మా బేగం, ఝాన్సీ, జ్యోతి, గంగావతి, రాహుల్, వర్షపాకల శేఖర్, సైదులు యాదవ్, ఆంజనేయులు, కార్తీక్, తరుణ్, పరుశురాములు, షమీం, రియాజ్ ఇందిరమ్మ గృహ నిర్మాణ లబ్ధిదారులు మరియు కాలనీవాసులు పాల్గొనడం జరిగింది.

## సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తే కఠిన చర్యలు: సీఐ విష్ణువర్ధన్ రెడ్డి

**వెల్దండ,జూన్ 14,నవభూమిన్యూస్:**నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలంలోని పోతేపల్లి గ్రామానికి చెందిన కొంతమంది యువకులు సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసినందుకు కేసు నమోదు చేయడం జరిగిందని వెల్దండ సీఐ విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు.వివరాల్లోకి వెళితే తేదీ 12.6.2025 రోజు పోతేపల్లి గ్రామంలో ఇద్దరు వ్యక్తుల మధ్య గొడవ జరగగా అట్టి విషయమై బాధితుడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేయబడింది అని సీఐ తెలిపారు.తర్వాత గొడవకు సంబంధించిన ఒక వీడియోను కొంతమంది వ్యక్తులు ఇందిరమ్మ ఇండ్ల కోసం కొట్టుకుంటున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అంటూ వాట్సప్ గ్రూపులలో తప్పుడు ప్రచారం చేయడం జరిగింది.ఈ విషయమై తప్పుడు ప్రచారాలు చేస్తున్న వ్యక్తులపైన వెల్దండ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయబడింది.కావున ఎవరైనా ఇలాంటి ఆధారాలు లే కుండా తప్పుడు వార్తలను ప్రచారం చేసిన లేదా వాట్సాప్ గ్రూప్ లలో ఫార్వర్డ్ చేసిన అట్టి వ్యక్తులపైన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి అని వెల్దండ సీఐ విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు.

## కాన్వకేషన్‌పై ముందడుగు



**డిచ్‌పల్లి-నవభూమి :** రాష్ట్రం పేరుమీద ఏర్పడిన తెలంగాణ యూనివర్సిటీలో ఆది నుంచి పాలనలో నిర్ల క్ష్యం రాజ్యమేలుతున్నది. తెలంగాణ విశ్వవిద్యాలయం ఏర్పడి 18 సంవత్సరాలు అవుతుండగా..ఇప్పటివరకు ఒకేసారి స్నాతకోత్సవం (కాన్వకేషన్) నిర్వహించారు. వర్సిటీలో నిర్వహించే అతి పెద్ద పండుగ స్నాతకోత్సవం. పీజీలో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా బంగారు పతకాలు అందజేసి సత్కరించి ప్రోత్సహించేందుకు విశ్వవిద్యాలయంలో ఏడాదికోసారి స్నాతకోత్సవం చేపట్టాలని యూజీసీ చెబుతోంది. కానీ తెలంగాణ యూనివర్సిటీలో ఈ 18 ఏండ్లలో ఒకసారి మాత్రమే నిర్వహించడం దురదృష్టకరం. నాలుగు నెలల క్రితం వీసీగా బాధ్యతలు చేపట్టిన ఆచార్య టి.యాదగిరిరావు స్నాతకోత్సవం నిర్వహణకు తొలి ప్రాధాన్యమిస్తూ ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను గతేడాది నవంబర్‌లో జారీ చేయించారు. దాతల ఔదార్యం పీజీ, పీహెచ్‌డీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బంగారు పతకాలు అందజేసేందుకు పదేండ్ల క్రితం అప్పటి వర్సిటీ అధికారులు దాతలను సంప్రదించారు. ఉమ్మడి జిల్లాకు చెందిన వివిధ హోదాల్లోని ప్రముఖులు, విద్యాసంస్థల అధిపతులు, స్వచ్ఛంద సేవకులు, రాజకీయ నేతలు ఆయా రంగాల్లోని వారు ముందుకొచ్చి రూ.33.80 లక్షలు విరాళంగా ఇవ్వగా వర్సిటీ అధికారులు బ్యాంకులో డిపాజిట్ చేశారు. ఈ నగదుకు వడ్డీ రూపంలో వచ్చిన సొమ్ముతో వివిధ కోర్సుల్లో ప్రతిభ చాటిన 131 మందికి పతకాలు అందించేందుకు ఉన్నతాధికారులు వాటిని తయారు చేయించడంలో నిమగ్నమయ్యారు. అన్ని అనుకున్నట్లు జరిగితే జూలై మూడోవారంలో స్నాతకోత్సవం నిర్వహించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ మెరుపు దాడులు

### 40 లీటర్ల నాటు సారా, బైక్ స్వాధీనం

### నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

### ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి



**కల్వకుర్తి,జూన్ 14,నవభూమిన్యూస్:**-వెల్దండ మండలంలో నాటు సారా తయారీ రవాణా కేంద్రాలపై కల్వకుర్తి ఎక్సైజ్ అధికారులు అల్లం తోటి బావి,కళ్యాణ వాగు తండా,రామోజీ తండాలో విస్తృతంగా మెరుపు దాడులు చేశామని ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి తెలిపారు.ఈ దాడుల్లో కల్యాణ వాగు తండా నుండి గుండాల గ్రామంలోకి అక్రమంగా ప్రతిరోజు నాటుసారా సరఫరా చేస్తున్న రత్లావత్ సురేష్ అనే వ్యక్తిని అరెస్టు చేసి నీ బైక్, మొత్తంగా 40 లీటర్ల స్వాధీనం చేసుకొని సీజ్ చేశారు. అదేవిధంగా దాడుల్లో 300 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేశారు.ఈ దాడుల్లో సీఐ వెంకట్ రెడ్డి, ఎస్సై వివేక్, సిబ్బంది రఘు, నార్య, బిక్షపతి, భగవాన్ రెడ్డి,పాల్గొన్నారు.

## శ్రీ సోమేశ్వర స్వామికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రత్యేక పూజలు



**పాలకుర్తి నవభూమి జూన్ 14 :**జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైనటువంటి స్వయంభువుశ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామిని జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రతిమ శనివారం దర్శించుకొని స్వామివారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి కి అర్చకులు స్వామి వారి శేషవస్త్రాలతో సన్మానించి, స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ జడ్జి సందీప, ఆలయ ఈఓమోహన్ బాబు , ఎస్సై దూలం పవన్ కుమార్ , ఆలయ పర్యవేక్షకులు కొత్తపల్లి వెంకటయ్య, అర్చకులు దేవగిరి లక్ష్మన్న, డివిఆర్ శర్మ , దేవగిరి అనిల్ కుమార్, మత్తగజం నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ 42 శాతం ఇచ్చాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించలేం

### 17న మెదక్ జిల్లా కేంద్రంలో బీసీ రౌండ్ టేబుల్ సమావేశం

### ఉమ్మడి జిల్లా నుండి బీసీలు అధిక సంఖ్యలో హాజరు కావాలి

**మెదక్ నవభూమిప్రతినిధి:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ ప్రకారం బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలు ప్రకటిస్తూ జీవో విడుదల చేసి ఆ తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర జాగృతి నాయకులు కొట్టాల యాదగిరి ముదిరాజ్ డిమాండ్ చేశారు. శనివారం మెదక్ జిల్లా కేంద్రంలోని స్థానిక అతిథి గృహం లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జాగృతి రాష్ట్ర నాయకులు కొట్టాల యాదగిరి, యునేటెడ్ పూలె ఫ్రంట్ రాష్ట్ర కో కన్వీనర్ లు విజయేంద్ర సాగర్, కుమారస్వామి రజక, లు హాజరయ్యారు. ఈ సందర్భంగా జాగృతి రాష్ట్ర నాయకులు యాదగిరి మాట్లాడుతూతెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గత ఎన్నికల సమయంలో కామారెడ్డి సభ లో ఇచ్చిన బీసీ డిక్లరేషన్ 42 శాతం అమలు చేశాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిం చాలని డిమాండ్ చేశారు. గతంలో ఈ రిజర్వేషన్ ల కోసం అనేక పోరాటాలు చేసినట్లు గుర్తు చేశారు. రిజర్వేషన్ అమలుకు అఖిల పక్షల తో ఢిల్లీ కి తీసుకెళ్తానని ముఖ్యమంత్రి నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. ఈ రిజర్వేషన్ ల అమలు చేయాలనే పోరాటం లో భాగంగా ఈ నెల 17న మెదక్ జిల్లా కేంద్రంలోని హెచ్ కన్వెన్షన్ హాల్ లో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. కావున మెదక్ ఉమ్మడి జిల్లా నుండి బీసీ నాయకులు పార్టీలకు అతీతంగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులుసదానందం, నర్సింలు, మెదక్ జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బండి గోపాల్, జాగృతి జిల్లా అధ్యక్షులు రమేష్ గౌడ్, కోశాధికారి సురేష్ ముదిరాజ్, అంకం కృష్ణ తో పాటు తదితరులు ఉన్నారు.



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ధన్యవాదాలు తెలిపిన నీలం మధు ముదిరాజ్

- కాంగ్రెస్ పార్టీతో సామాజిక న్యాయం...
- మంత్రివర్గ విస్తరణ, టీపీసీసీ కమిటీలలో అన్ని వర్గాలకు పెద్దపీట
- బీసీలలో అత్యధికంగా ఉన్న ముదిరాజ్ సమాజానికి మంత్రి పదవి ఇవ్వడం ఇందుకు నిదర్శనం



**పఠాన్ చెరు - నవభూమి ప్రతినిధి:** సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని మరోసారి రుజువైందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ కాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. మంత్రివర్గ విస్తరణతో పాటు టీపీసీసీ కమిటీల్లో అన్ని వర్గాలకు ప్రాధాన్యత ఇచ్చిన సందర్భాన్ని పురస్కరించుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని హైదరాబాద్ జుబ్లీహిల్స్ లోని వారి నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి ధన్యవాదాలు తెలిపారు.
ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాలకు ప్రాధాన్యత కల్పిస్తామని రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను నిలబెడుతు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గ విస్తరణతో పాటు టీపీసీసీ కమిటీలో అందరికీ సమ ప్రాధాన్యత కల్పించారని కొనియాడారు.
రెండో విడతలో ఇచ్చిన మూడు మంత్రి పదవులు ఒకటి బీసీలలో అత్యదికులైన ముదిరాజ్ సామాజిక వర్గంతో పాటు రెండు దళితులకు కేటాయించడాన్ని ఆయన స్వాగతించారు.
బహుజనులతో పాటు యావత్ తెలంగాణ సమాజమంతా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రుణపడి ఉంటామని తెలిపారు.యావత్ తెలంగాణ ప్రజల తరపున ముఖ్యమంత్రి రేవంత్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమం అభివృద్ధితోపాటు సమన్యాయాన్ని విరివిగా ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి మోగించేలా కృషి చేస్తానని స్పష్టం చేశారు.

# అమీన్‌పూర్‌లో ఘనంగా వనమోత్సవం

### నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పఠాన్ చెరు - నవభూమి ప్రతినిధి:** భవిష్యత్తు తరాలకు ఆరోగ్యకరమైన ఆహ్లాదకరమైన వాతావరణం అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించాల్సిన గురుతర బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని చక్రపురి కాలనీలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మున్సిపాలిటీలలో నిర్వహిస్తున్న వందరోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా వన మహోత్సవం - మొక్కలు నాటుదాం కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై.. మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొక్కల పెంపకంపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ప్రభుత్వ, ప్రైవేటు ఖాళీ స్థలాలతో పాటు పార్కులు, గేటెడ్ కమ్యూనిటీలు, దేవాలయాలు, పరిశ్రమల ఆవరణలో పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని కోరారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, అమీన్ పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

### శివాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే జీఎంఆర్

అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని చక్రపురి కాలనీలో రిటైర్డ్ ఉద్యోగులు తమ సొంత నిధులతో నిర్మిస్తున్న శివాలయాన్ని ఎమ్మెల్యే జిఎంఆర్ పరిశీలించారు. రాబోయే రోజుల్లో ఆలయ నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.






# పంచాయతీ కార్యదర్శుల డీఎస్ఆర్ గుదిబండ



**అశ్వారావుపేట-నవభూమి :** గ్రామాల అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న గ్రామ పంచాయతీ కార్యదర్శులపై రేవంత్‌రెడ్డి సర్కార్ డీఎస్ఆర్(డైలీ శానిటేషన్ రిపోర్ట్) యాప్ గుదిబండ మోపింది. పంచాయతీ పాలకవర్గాలు లేక ఒకవైపు, నిధులు మంజూరు కాకపోవడంతో మరోవైపు అప్పుల పాలవుతున్నారు. సుమారు 18 యాప్‌లతో మానసికంగా ఆందోళన చెందుతున్న కార్యదర్శులపై ఇటీవల పారిశుధ్య నిర్వహణకు కొత్తగా జారీ చేసిన మార్గదర్శకాలు మరింత భారంగా మారాయి. ఈ మాడ్యూల్ అమలుకు ఉద్యోగులు ససేమిరా ఒప్పుకోవడం లేదు. దీనిని వ్యతిరేకిస్తూ ఇప్పటికే పంచాయతీరాజ్ కమిషనర్‌తోపాటు జిల్లా పంచాయతీ అధికారికి వినతిపత్రాలు అందించి సహాయ నిరాకరణ చేపట్టారు.గ్రామ పంచాయతీల పరిధిలో పారిశుధ్య నిర్వహణ కోసం డీఎస్ఆర్ యాప్‌ను అమలు చేస్తున్నారు. దీని ప్రకారం ప్రతిరోజూ పారిశుధ్య నిర్వహణ అనంతరం ఫొటోలతోపాటు వివరాలను యాప్‌లో నమోదు చేస్తున్నారు. అయితే ఈ విధానంతో అదనపు పనిభారం పడుతుందంటూ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే యాప్ అమలును పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. జిల్లావ్యాప్తంగా 478 గ్రామ పంచాయతీలు ఉండగా.. సుమారు 40 పంచాయతీ కార్యదర్శుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వీటి ఇన్‌చార్జి బాధ్యతలు కూడా పక్క పంచాయతీ కార్యదర్శులకు భారంగా మారింది.డీఎస్ఆర్ యాప్‌లో ఎందుకు?గ్రామ పంచాయతీల్లో పారిశుధ్య నిర్వహణకు ప్రభుత్వం ప్రత్యేకంగా డైలీ శానిటేషన్ రిపోర్ట్ (డీఎస్ఆర్) యాప్‌ను అమల్లోకి తీసుకొచ్చింది. దీనిద్వారా పంచాయతీ పరిధిలో ఎన్ని గృహాల నుంచి చెత్త సేకరిస్తున్నారో యాప్‌లో నమోదు చేయాలి. రోజూ మొత్తం ఎన్ని ఇళ్ల నుంచి ఎంత పరిమాణంలో చెత్త సేకరిస్తున్నారో పూర్తి వివరాలు నమోదు చేయాలి. తాజాగా తడి చెత్త, పొడి చెత్త సేకరణ, వీటి విక్రయం ద్వారా ఎంత ఆదాయం వచ్చిందో కూడా నమోదు చేయాలని ప్రభుత్వం కొత్త గైడ్‌లైన్స్ జారీ చేసింది. ఈ 'శ్రమదానం' మాడ్యూల్ గ్రామ కార్యదర్శులను మరింత పని ఒత్తిడికి గురిచేస్తున్నది. అంతేకాకుండా రోజూ వారీగా చేసే పనులు పడకేస్తాయంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మారుమూల గ్రామాల్లో ఇంటర్‌నెట్ సమస్య తరుచూ ఉత్పన్నం కానుండడంతో యాప్‌లో వివరాల నమోదుకు తీవ్ర ఆటంకం కలుగుతుందని అసంతృప్తి వెలిబుచ్చుతున్నారు. ఈ విషయమై డీపీవో చంద్రమౌళిని వివరణ కోరేందుకు 'నమస్తే తెలంగాణ' ఫోన్లో ప్రయత్నించగా.. ఆయన స్పందించలేదు.యాప్‌లతో మానసిక ఒత్తిడిగ్రామ పంచాయతీల నిర్వహణలో కార్యదర్శులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. ఏ ప్రభుత్వ ఉద్యోగికి లేనన్ని బాధ్యతలు కేవలం పంచాయతీ కార్యదర్శులు మోస్తున్నారు. ముఖ్యంగా పారిశుధ్యం, డంపింగ్ యార్డులు, పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠధామాలు, నర్సరీల నిర్వహణతోపాటు ఓటరు జాబితా సర్వే, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల విచారణ, మిషన్ భగీరథ వంటి అనేక బాధ్యతలతో సుమారు 18 యాప్‌లను నిర్వహిస్తున్నారు. వీటన్నింటితో రోజూ తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. వీటి ఒత్తిడితో అదనంగా పనిభారం పడుతుందంటూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సహాయ నిరాకరణ ఉద్యమం చేపట్టారు. జిల్లా పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారులు మాత్రం ప్రభుత్వ నిబంధనల ప్రకారం కార్యదర్శులు కొత్త మాడ్యూల్‌లో వివరాలు కచ్చితంగా నమోదు చేయాలని స్పష్టం చేస్తున్నారు.ప్రభుత్వం నిధులు విడుదల చేయాలి..యాప్‌లతో క్షేత్రస్థాయి ఇబ్బందులు ఎదుర్కొంటున్న పంచాయతీ కార్యదర్శులపై ప్రభుత్వం పని భారం తగ్గించాలి. పాలకవర్గాలతో సంబంధం లేకుండా పంచాయతీలన్నింటికీ క్రమం తప్పకుండా నిధులు విడుదల చేయాలి. నిధులు లేకుండా పంచాయతీల నిర్వహణ ఎలా సాధ్యమవుతుందో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచించాలి. చెత్తను తూకం వేసి యాప్‌లో వివరాలు నమోదు చేయడం ఇబ్బందితో కూడుకున్న పని. మారుమూల గ్రామాల్లో ఇంటర్ నెట్ సమస్య అధికంగా ఉంటుంది.మానసిక ఒత్తిడికి గురవుతున్నాం..ప్రభుత్వం పంచాయతీల నిర్వహణ, ఇతర పనుల కోసం తీసుకొస్తున్న యాప్‌లతో మానసిక ఒత్తిడికి గురవుతున్నాం. ఏ ప్రభుత్వ ఉద్యోగికి లేని పనిభారం కార్యదర్శులు మాత్రమే మోస్తున్నారు. పాత అల్లిగూడెం పంచాయతీతోపాటు పేరాయిగూడెం, గుర్రాలచెరువు పంచాయతీల అదనపు బాధ్యతలు నిర్వర్తించాను. ఇటీవల అశ్వారావుపేట మున్సిపాలిటీలో గుర్రాలచెరువు, పేరాయిగూడెం పంచాయతీలు విలీనం కావడంతో కొంత ఉపశమనం కలిగింది.యాప్‌ను రద్దు చేయాలి..గ్రామ పంచాయతీల నిర్వహణకు ప్రభుత్వం అమలు చేస్తున్న యాప్‌లను రద్దు చేయాలి. పనుల నిర్వహణలో పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాలకవర్గాలు లేక ప్రభుత్వం నుంచి నిధులు విడుదలకాక అప్పుల పాలై ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు. అందుకే రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు యాప్ అమలును వ్యతిరేకిస్తూ పంచాయతీరాజ్ కమిషనర్‌తోపాటు డీపీవోకు వినతిపత్రం అందించి సహాయ నిరాకరణ ఉద్యమం చేపట్టాం.

# భూ సమస్యలకు పరిష్కారం




**రఘునాథపాలెం-నవభూమి ::** ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టం ద్వారా భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో డీసీసీడీ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావుతో కలిసి పీఏసీఎస్ అధ్యక్ష, కార్యదర్శులు, కో ఆపరేటివ్ అధికారులకు భూభారతి చట్టంపై శుక్రవారం ఆయన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భూభారతి ద్వారా భూ సమస్యలు సత్వరమే పరిష్కారమవుతాయని, భూసమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్లపై ప్రజలకు అభ్యంతరం ఉంటే అప్పీల్ చేసుకునే అవకాశం భూభారతి చట్టం కల్పించిందన్నారు.గతంలో కేవలం సివిల్ కోర్టుల ద్వారా మాత్రమే లభించే పరిష్కారం నేడు రెవెన్యూ వ్యవస్థ దగ్గర అందుబాటులో ఉన్నట్లు ఆయన తెలిపారు. పెండింగ్, సాదాబైనామా సమస్యల పరిష్కారం కోసం భూభారతి చట్టం ద్వారా ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. సమావేశంలో జిల్లా సహకార అధికారి గంగాధర్, డీసీసీబీ సీఈవో వెంకట ఆదిత్య, వరంగల్ తెలంగాణ కో ఆపరేటివ్ యూనియన్ వైస్ ప్రిన్సిపల్ రాజయ్య, కో ఆపరేటివ్ అధికారులు పాల్గొన్నారు.

## వీపనగండ్ల చిన్నంబావి రైతుల కోసం సింగోటం గోపాల్ దీన్నె లింకు కెనాల్ పనులు శంకుస్థాపన






**వీపనగండ్ల జూన్ 15 నవభూమి:** వీపనగండ్ల మండల సంగినేనిపల్లి గ్రామంలో సింగోటం గోపాల్ దీన్నె లింక్ కెనాల్ పనులకు శంకుస్థాపన . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర మంత్రి, జూపల్లి కృష్ణారావు భూమి పూజ చేసి కెనాల్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.ఈ కేల్లా ఇప్పుడు 18.925 కిలోమీటర్ల కు లింక్ కెనాల్ నిర్మాణానికి రూ. 147 కోట్లు, కొర్లకుంట నర్సాయిపల్లి మధ్యలో టర్నల్ ఉంటుందన్నారు. అలాగే ఎన్నికల ఇచ్చి హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తామని మంత్రి జూపల్లి,ఈ కెనాల్ నిర్మాణం ద్వారా చిన్నంబావి,వీపనగండ్ల మండలాలు సస్యశ్యామలంగా మారనున్నాయి. రైతుల కళ్లల్లో ఆనందాన్ని చూడాలన్న తపనతో మొదలైన ఈ ప్రాజెక్ట్ భవిష్యత్ తరాలకు ఒక మార్గదర్శకంగా ఉంటుంది అన్నారు.ఈ కెనాల్ ద్వారా రైతులకు ఎటువంటి ఇబ్బంది కలకూడదని ఉన్నంత అధికారులతో మాట్లాడిన మంత్రి జూపల్లి, అలాగే త్వరగా త్వరగా పనులు ప్రారంభించి పనులు పూర్తి చేసే విధంగా చొరవ తీసుకోవాలని కాంట్రాక్టర్లను మంత్రి జూపల్లి చొరవ తీసుకోవాలన్నారు .ఈ కార్యక్రమంలో లింకు కెనాల్ ఈఈలు డి ఈ లు, ఏఈలు, ఉమ్మడి మండల మాజీ ప్రజాప్రతినిధులు, స్థానిక రైతులు, గ్రామస్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## భూ నిర్వాసితులకు పరిహారం పంపిణీ



**సిరిసిల్ల జూన్ 14 నవభూమి బ్యూరో :**10 మందికి నష్టపరిహారం చెక్కులు అందించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వేములవాడ పట్టణంలో రోడ్డు విస్తరణలో భూములు కోల్పోతున్న నిర్వాసితులకు శనివారం చెక్కులు పంపిణీ చేశారు. వేములవాడ తిప్పాపూర్ బ్రిడ్జి నుంచి శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం వరకు రోడ్డు విస్తరణ చేపట్టనున్న సందర్భంగా భూములు కోల్పోతున్న నిర్వాసితులకు జిల్లా సమీకృత కార్యాలయల సముదాయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, వేములవాడ ఆర్డీవో రాధాబాయి చెక్కులు పంపిణీ చేశారు వేములవాడలోని 10 మందికి చెక్కులు అందజేశారు.కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీ, అంబేద్కర్, ఆలోచన విధానాలను ముందుకు తీసుకువెళ్దాం!!

### మంత్రి జూపల్లి







**వీపనగండ్ల జూన్ 14 నవభూమి :** అగ్ర నాయకులు రాహుల్ గాంధీ పిలుపుమేరకు మహాత్మాగాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానాలను ముందుకు తీసుకు వెళ్దామని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శనివారం వీపనగండ్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదంతో పార్టీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలతో కలిసి మంత్రి జూపల్లి కృష్ణారావు పాదయాత్ర చేశారు. మండల కాంగ్రెటస్ నాయకులతో కలిసి మహాత్మా జ్యోతిరావు పూలే , డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్, విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ... అనాడు బ్రిటిష్ పాలనలో వివక్షకు, ఆరాచకాలకు వ్యతిరేకంగా గాంధీ ఎన్నో పోరాటాలు చేశారని, అనేక మంది స్వాతంత్ర్య సమరయోధులను ఏకం చేసి స్వతంత్ర పోరాటాన్ని ముందుకు తీసుకెళ్లారని అన్నారు. గాంధీ ఆలోచన అని, ఆయన ఆశయ సాధనకు ఇందిరా గాంధీ ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. అలాగే రాజ్యాంగ రచన కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రేయింబవళ్లు శ్రమించారని, అంటరానితనాన్ని నిషేధించి.. ఊరూరా నిలువెత్తు విగ్రహమై నిలిచారని పేర్కొన్నారు. భారతదేశ ప్రజల ఆలోచన విధానమే భారత రాజ్యాంగం అని స్పష్టం చేశారు. మహాత్మగాంధీ, అంబేద్కర్ మహనీయుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.భారత రాజ్యాంగాన్ని దేశ సమగ్రతను కాపాడుకునేందుకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా చేపట్టిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదముతో పెద్ద ఎత్తున ఉద్యమిద్దమన్నారు. ఈ కార్యక్రమంలో నాగర కర్నూల్ పర్యటకశాఖాధికారి కల్వరాల నరసింహ, మండల కాంగ్రెస్ నాయకులు గోదాల బీరయ్య, నారాయణరెడ్డి, ఎత్తం కృష్ణయ్య, బాల్ రెడ్డి, గంగిరెడ్డి, ఎస్ రవీందర్ రెడ్డి, ఎస్ వెంకటయ్య, వెంకట రాజయ్య, చక్రర వెంకటేష్, గోపి, కావలి మహేష్, వెంకటస్వామి, బిచ్చన్న సాగర్, ముంత రాజు, గ్రామ కాంగ్రెస్ నాయకులు మండల కాంగ్రెస్ నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కేసుల సత్వర పరిష్కారానికి రాజీయే మార్గం..




**మహబూబాబాద్-నవభూమి:** కక్షిదారులు తమ కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవాలని జిల్లా కోర్టు జడ్జి మహమ్మద్ రఫీ అన్నారు. శనివారం మహబూబాబాద్ జిల్లా కోర్టులో నిర్వహించిన జాతీయ లోక్అదాలత్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రజలు క్షనికావేశంలో గొడవలు, ఘర్షణలకు దిగి తమ అమూల్యమైన సమయాన్ని వృథా చేసుకోకూడదని సూచించారు. చిన్న విషయాలకే పోలీస్ స్టేషన్లకు వెళ్లి కేసులు పెట్టి ఇబ్బందులకు గురికావద్దని పేర్కొన్నారు. భార్యాభర్తల కేసులు, కుటుంబ తగాదాలు, భూములకు సంబంధించిన విషయాలను రాజీమార్గంలో పరిష్కరించుకునే చక్కని అవకాశం ఉందని, దీనిని కక్షీదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపుల్ సీనియర్ స్వాతి, మురారి, కృష్ణతేజ్, న్యాయవాదులు పాల్గొన్నారు.రాజీ మార్గంలో కేసులను పరిష్కరించుకోవాలిములుగు: పెండింగ్ కేసులను కక్షిదారులు రాజీ మార్గంలో పరిష్కరించుకోవాలని ములుగు జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎస్‌వీపీ సూర్య చంద్రకళ అన్నారు. జాతీయ లోక్ అదాలత్‌లో భాగంగా ములుగులోని కోర్టు భవనాల సముదాయంలో లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. క్షణికావేశంలో నమోదైన కేసుల పరిష్కారానికి రాజీమార్గాన్ని ఎంచుకుంటే కక్షిదారులకు విలువైన సమయం ఆదా అవడంతో పాటు ప్రశాంత జీవనం పొందే అవకాశం లభిస్తుందన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి జరిగే లోక్ అదాలత్‌ను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోర్టు న్యాయమూర్తులు, న్యాయవాదులు, పోలీస్ అధికారులు, కక్షిదారులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి జిల్లా టీయూడబ్ల్యూజే(ఐజేయూ) యూనియన్ కమిటీలో పలువురికి చోటు



**రామగిరి, జూన్ 14 నవభూమి :**పెద్దపల్లి జిల్లా టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ప్రెస్ క్లబ్ యూనియన్ కమిటీలో పలువురికి చోటు లభించింది. పెద్ద పల్లి జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా యూనియన్ ఎన్నికలలో గోదావరిఖని మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జిల్లా అధ్యక్షులుగా మాల్లోజుల.వంశీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రామగిరి (సెంటినరీ కాలనీ) ప్రెస్ క్లబ్ నుండి జిల్లా ఉపాధ్యక్షుడిగా పొన్నం శ్రీనివాస్ గౌడ్, జాయింట్ సెక్రెటరీ గా జ్యోతుల ప్రవీణ్ కుమార్, ఈసి మెంబర్లుగా చింతం కిరణ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు పివి రావు, బండ సాయి శంకర్,బుర్ర తిరుపతి గౌడ్, చిందం రమేష్, కాపర్తి వెంకటేష్, చిలుకా సురేష్, పోలు మధుకర్,సూత్రం శ్రీధర్ పొన్నం నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి పైపులైన్ నిర్మాణానికి రూ.25లక్షలు మంజూరు

**కల్వచర్ల గ్రామ అభివృధికి ప్రత్యేక దృష్టి సారించిన మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబుకి ధన్యవాదాలు - మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి**



**రామగిరి, జూన్ 14 నవభూమి న్యూస్:**కల్వచర్ల గ్రామానికి ప్రధాన సమస్య అయినటువంటి గ్రామ రోడ్ సమస్య గురించి రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు మంత్రిగా ప్రమాణస్వీకరణ చేసిన అనంతరం మొట్టమొదటి సారిగా గ్రామ పంచాయతీ,వైద్య ఉపకేంద్రం భవనం ప్రారంబానికి విచ్చేసిన సందర్భంగా మాజీ సర్పంచ్ గంట పద్మ వెంకటరమణ రెడ్డి గ్రామములోని ప్రధాన సమస్యలు రోడ్, డ్రైనేజ్, త్రాగునీటి పైప్ లైన్ కోసం వినవించగా వెంటనే స్పందించి మొదటగా రోడ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయగా ప్రస్తుతం గ్రామ ప్రజల సహకారంతో రోడ్ పనులు జరుగుచున్నవి.రోడ్ పనులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అక్కడే ఉండి అన్ని విధాల గ్రామ ప్రజల సహకారంతో రోడ్ పనిచేస్తున కాంట్రాక్ట్ పనివారికి సహకారం అందించడం జరుగుతుంది. అలాగే మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ హర్ష కల్వచర్ల గ్రామానికి త్రాగు నీటి పైప్ లైన్ కోసం 25లక్షలు మంజూరు చేయడం జరిగింది. ఇచ్చిన మాట ప్రకారం గ్రామ అభివృద్ధికి సహకారం అందిస్తున్న మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు కి ప్రత్యేక కృతజ్ఞతలు అలాగే జిల్లా కలెక్టర్ కోయహర్ష గారికి,సంబంధిత అధికారులకు గ్రామ ప్రజల పక్షాన గ్రామ మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి ,మాజీ సర్పంచ్ గంట పద్మ, మాజీ ఎంపీటీసీ కొట్టే సందీప్ ,మాజీ ఉప సర్పంచ్ వేము కనకయ్య,గ్రామ శాఖ అధ్యక్షుడు కొలిపాక సారయ్య,మేకల మారుతి మరియు కాంగ్రెస్ గ్రామ కమిటీ పక్షాన మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర మంత్రి జూపల్లి



**వీపనగండ్ల జూన్ 15 నవభూమి :**వీపనగండ్ల మండల సంగినేనిపల్లి గ్రామం నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు, సంగినేనిపల్లి గ్రామం మాజీ ఎంపీటీసీ ధనుంజయుడు ఆహ్వానం మేరకు తన మేనల్లుడు రాజు కళ్యాణి వివాహ వేడుకలో కాంగ్రెస్ నాయకులతో కలిసి అక్షింతలు వేసే ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## పలుకుబడి ఉంటేనే ఇందిరమ్మ ఇల్లు

**జన్నారం,నవభూమి:-**ఇందిరమ్మ రాజ్యంలో నిరుపేదలకు సొంతింటి కల సాకారం అయ్యే అవకాశాలు సన్నగిల్లుతున్నాయి. గ్రామాల్లో పలుకుబడి ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జన్నారం మండలంలోని పలు గ్రామాలలో నిరుపేద కుటుంబానికి చెందిన వారు వందలాది మంది దరఖాస్తు చేసుకున్నారు ఇంటింటికి జరిగిన సమగ్ర కుటుంబ సర్వే లోసైతం ఇల్లు లేదని నమోదు చేసుకున్నప్పటికీ ఊరిలో అర్హులకు కాకుండా అనరులకు ఇండ్లు మంజూరు కావడంతో నిరుపేద కుటుంబానికి చెందిన వారు లబోదిబోమంటున్నారు ఇందిరమ్మ రాజ్యం అని చెప్పుకుంటున్న పాలకులకు ఊరిలో నివసిస్తున్న వారు ఎలాంటి వారు గుర్తించడం లేదా అని అర్హులు ప్రశ్నిస్తున్నారు ఊరిలో పలుకుబడి ఉన్న వారికే ఇందిరమ్మ కళ్ళు కేటాయిస్తున్నారని ఆరోపిస్తున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు పాలకులు స్పందించి అర్హులైన వారికి ఇండ్లు కేటాయించాలని ఇండ్ల ఎంపికపై ఏర్పడిన కమిటీలు ఏమి చేస్తున్నాయని అధికారులు వాటికి తలొగ్గి నిర్ణయాలు తీసుకోవద్దని కనీస గూడు లేని వారికి ప్రిఫరెన్స్ ఇవ్వాలని అర్హులైన నిరుపేద కుటుంబాలు అధికారులను కోరుతున్నారు.

## ఇంట్లో అక్రమంగా నిల్వ చేసిన రేషన్ బియ్యాన్ని స్వాదీనం చేసుకున్న పోలీసులు



**మిర్యాలగూడ నవభూమి, జూన్ 14:-** మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామంలో అక్రమంగా నిల్వ చేసిన రేషన్ బియ్యంను మిర్యాలగూడ పోలీసులు శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. మిర్యాలగూడ పోలీసులు శుక్రవారం తెల్లవారుజామున స్వాధీనం చేసుకున్నారు. డీఎస్పీ కె.రాజశేఖర్ రాజు పర్యవేక్షణలో స్టింగ్ ఆపరేషన్ నిర్వహించి బియ్యం స్వాధీనం చేసుకున్నారు.మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామంలో ఒక ఇంట్లో అక్రమ రేషన్ బియ్యం స్వాదీనం చేసుకున్నారు.రూరల్ ఎస్ఐ లక్ష్మయ్య అక్రమ డంప్ లపై మెరుపు దాడి చేసి దాదాపు 15 నుంచి 20 క్వింటాల్ రేషన్ బియ్యం పట్టుకున్నట్టు తెలిసింది.దాడిలో పాల్గొన్న సిబ్బందిని డీఎస్పీ రాజశేఖర్ రాజు అభినందించారు.రూరల్ సిబ్బంది, స్పెషల్ బ్రాంచ్ పోలీసులు పాల్గొన్నట్టు సమాచారం.

## బాల్యం నుండే బైక్ చోరీలు

**అంతరాష్ట్ర దొంగయ్యాడు అదుపులోకి తీసుకుని 5 బైకులు స్వాధీనం చేసుకున్న పోలీసులు**



**మిర్యాలగూడ నవభూమి, జూన్ 14:-** అతడు చూసేందుకు మైనర్ బాలుడే కానీ.. అంతర్రాష్ట్ర బైక్ దొంగగా మారాడు. పలు రాష్ట్రాలలో ఖరీదైన బైకులను చకచక్ కింద కొట్టేయడం లో నేర్పరి అయ్యాడు. ఇప్పటికే పలుమార్లు జైలుకెళ్ళినప్పటికీ, తన బుద్ధి మార్చుకోకుండా బైక్ దొంగతనాలే లక్ష్యంగా పెట్టుకున్నాడు. అలాంటి అంతర్రాష్ట్ర బాల నేరస్తుడిని శనివారం వన్ టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఖరీదైన ఐదు బైకులను స్వాధీనం చేసుకున్నారు. డి.ఎస్.పి కే రాజశేఖర్ రాజు శనివారం కేసు వివరాలను వెల్లడించారు. శనివారం నాడు పట్టణంలోని ఈదులగూడ చౌరస్తా వద్ద పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా పల్సర్ బైక్ పై వస్తూ మైనర్ బాలుడు పట్టుబడ్డాడు. బండి పత్రాలు అడుగగా పొంతనలేని సమాధానాలు చెప్పడంతో అనుమానంతో తమదైన స్టైల్ లో విచారణ చేపట్టగా, పాత నేరస్తుడిగా, అంతర్రాష్ట్ర బైకుల దొంగగా గుర్తించారు. గతంలో హైదరాబాదులోని పలు ప్రాంతాలతో పాటు, ఆంధ్రప్రదేశ్లోని పెనుగంచిప్రోలు బైకులు అపహరించడంతో పట్టుకున్న పోలీసులు అతడిని జువైనల్ కోర్టు కు హాజరు పరిచే సమయంలో, తెలివిగా తప్పించుకున్నాడు. అక్కడి నుండి కర్ణాటక బెంగళూరు వెళ్లి అక్కడే ఉంటూ తన దొంగతనాలను యధావిధిగా కొనసాగిస్తున్నాడు. ఖరీదైన బైకులను చాకచక్యంగా కొట్టేస్తూ, జల్సాలు చేస్తున్నట్లు తెలిపారు. ఇటీవల మిర్యాలగూడ ఎస్సీ గురుకుల కాలేజీలో విద్యార్థి నందిపాటి తరుణ్ బైక్ ను కాలేజీ బయట ఉండగా గుర్తుతెలియని దుండగులు అపహరించినట్లు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసును చేదించినట్లు తెలిపారు. కేసును చాకచక్యంగా చేదించిన వన్టౌన్ సిఐ మోతీరామ్, ఎస్ఐ బి శ్రీనివాస్, కానిస్టేబుల్ ఎన్ శ్రీను, వీరబాబు, రాజు, ప్రసాద్ లను ప్రత్యేకంగా అభినందించారు.

## రోడ్లపై నిర్వహిస్తున్న డ్రైనేజీ నీటీతో ప్రజల ఇబ్బందులు

**సిపిఎం నేతలు**



**మిర్యాలగూడ నవభూమి, జూన్ 14:**హ మిర్యాలగూడ పట్టణంలోని ప్రధాన మురికి కాలువ డ్రైనేజీ నిండి మురికి నీరు రోడ్లపై వచ్చి ప్రజలకు ఇబ్బందులు పడుతున్నారని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం స్థానిక అంబేద్కర్ చౌరస్తా రోడ్లపై పారుతున్న డ్రైనేజీ నీరు, పొంగిపొర్లుతున్న డ్రైనేజీని సిపిఎం ఆధ్వర్యంలో పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ బస్టాండ్ లో ఉన్న మరుగుదొడ్ల నీరు ప్రధాన డ్రైనేజీ ద్వారా ప్రధాన మురికి కాలువలో కలిపారని డ్రైనేజీ నిండిపోవడంతో మురికి నీరు రోడ్లపైకి వచ్చి చేరుతుందన్నారు. గత వారం రోజులుగా రోడ్లపై మురికి నీరు ప్రవహిస్తున్న మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అంబేద్కర్ చౌరస్తా కొబ్బరి బొండాల షాపు వద్ద నుండి మురికి నీరు రోడ్డు వెంట శరత్ బాబు హాస్పిటల్ వరకు వెళుతుందని రోడ్డుపై రోడ్డు కిరువైపులా మురికి కాలువల మీరు ప్రవహిస్తుందన్నారు. ఆరోపించారు. అటుగా వచ్చి వెళ్లే పాదాచారులు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. వాహనాలు వచ్చి వెళ్లే సమయంలో మురికి నీరు పాదాచారులపై పడుతుందని తెలిపారు. నాలుగైదు రోజులుగా మురికి నీరు రోడ్డుపై ప్రవహిస్తున్న మున్సిపల్ అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపించారు మున్సిపల్ అధికారుల పరిధిలో పై పట్టణ ప్రజల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్టు తెలిపారు. తక్షణమే మున్సిపల్ అధికారులు స్పందించి రోడ్డుపై ప్రవహిస్తున్న మురికి నీరును అరికట్టి డ్రైనేజీని శుభ్రపరిచి రోడ్లపై నీరు ప్రవహించకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో ప్రజలను సమీకరించి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం టూ టౌన్ కార్యదర్శి భావండ్ల పాండు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రవినాయక్, రేమిడాల పరశురాములు, అయూబ్, హమాలి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు తిరుపతి రామ్మూర్తి, సీనియర్ నాయకులు సత్యనారాయణ రావు,నాయకులు తేలుకుంట్ల పాపిరెడ్డి, రవినాయక్ పాల్గొన్నారు.

## బడీడు పిల్లలను పాఠశాలలో చేర్పించాలి



**బజార్‌హత్నూర్-నవభూమి :**ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని, బడీడు పిల్లలను పాఠశాలలో చేర్పించాలని ఎమ్మెల్యే అనిల్ జాదవ్, ఎంపీ గోడం నగేశ్ అన్నారు. శుక్రవారం బజార్‌హత్నూర్ మండలంలోని జాతర్ల గ్రామంలోని వేంకటేశ్వర ఆలయంలో గిరిజన అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జాతర్ల, మాడగూడ, పార్డి, పట్నాపూర్ పాఠశాలలకు చెందిన 185 మంది విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీ నగేశ్, ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ముందుగా సరస్వతీ దేవి చిత్రపటం వద్ద పూజలు చేశారు. అనంతరం ఎంపీ, ఎమ్మెల్యేల ఒళ్లో చిన్నారులను కూర్చొబెట్టుకొని ఒక్కొక్కరికీ అక్షర శ్రీకారం చేయించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న మౌలిక వసతులపై పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి విద్యార్థుల సంఖ్య పెంచాలని సూచించారు.గిరిజన అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో గిరిజన బిడ్డల కోసం అక్షర శ్రీకారం కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో డీడీ జాదవ్ అంబాజీ, జిల్లా క్రీడాధికారి పార్థసారథి, మండల విద్యాధికారి కిషన్‌గుప్తా, ఏసీఎం జగన్, జీసీడీవో ఛాయా, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎంలు చందన్, కిషన్‌రెడ్డి, సుదర్శన్, శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


## ధాన్యం డబ్బులు చెల్లించాలి



**భైంసాటౌన్- నవభూమి :** కొనుగోలు కేంద్రాల్లో విక్రయించిన ధాన్యానికి సంబంధించిన డబ్బులు ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేస్తూ భైంసా మండలంలోని కుంసర గ్రామ రైతులు శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో వడ్లు విక్రయించి ఇరవై రోజులైనా డబ్బులు చెల్లించడం లేదని తెలిపారు. వానాకాలం ప్రారంభమైనందున విత్తనాలు, ఎరువులు ఇతర ఖర్చులకు ఇబ్బంది పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.కేసీఆర్ హయాంలో రెండు రోజుల్లోనే డబ్బులు ఖాతాల్లో జమయ్యేవని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇరవై రోజులైనా డబ్బులు జమ చేయడం లేదన్నారు. సేకరించిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించినా ఇప్పటివరకు తమకు ఓటీపీ రాలేదని, ఆధార్ కార్డు జిరాక్స్ అడగడం లేదని ఆందోళన చెందుతున్నారు. గ్రామంలో ఇంకా 100 క్వింటాళ్ల ధాన్యాన్ని కొనాల్సి ఉన్నా ఇప్పటివరకూ లారీలు పంపించడం లేదన్నారు. ఈ నిరసనలో మాజీ సర్పంచ్ ప్రవీణ్, రైతులు సొలంకి రవికాంత్, సూర్యవంశీ రవికాంత్, శంకర్, గైక్వాడ్ గౌతమ్ తదితరులు పాల్గొన్నారు. వడ్ల పైసలొస్తేనే సాగు పనులు చేసుడు..నాకు ఓటీపీ వచ్చి 12 రోజులైంది. కానీ ఇప్పటికీ నా ఖాతాలో పైసలు జమ కాలేదు. యాసంగిలో పండించిన వడ్ల పైసలు వస్తేనే నేను వ్యవసాయం చేయగల్గుతాను. పైసలు తొందరగా వస్తాయనుకొని క్వింటాలుకు 5 కిలోల చొప్పున తరుగు తీసినా ఒప్పుకున్నా. ఇప్పటికీ గ్రామంలో 100 క్వింటాళ్లకు పైగా వడ్ల కుప్పలు రోడ్లపైనే ఉన్నాయి. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల దాదాపు మా ఊరి వాళ్లు 200ల క్వింటాళ్ల వరకు నష్టపోయినం. మిగిలిన వడ్లను కొని, మా బాధను అర్థం చేసుకుని ఇప్పటికైనా పైసలు జమ చేస్తే బాగుంటది.మిగిలిన వడ్లు కొనాలితడిసిన ధాన్యాన్ని, మిగిలిపోయిన ధాన్యాన్ని ఒక లారీ తీసుకొచ్చి తీసుకెళ్తాం అన్నారు. నేను రోడ్డుపై ధాన్యం ఆరబోసి 20 రోజులకు పైగా అయింది. లారీ రాలేదు వడ్లు కొనలేదు. రోజు వడ్లకు కాపలాతోనే దినం గడిచి పోతున్నది. వర్షాలు పడుతున్నాయి. ఇప్పటికైనా మా రైతుల బాధలు అర్థం చేసుకుని ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని వేడుకుంటున్నాం.

## మద్యానికి బానిసవుతున్న యువత

**ఆదిలాబాద్- నవభూమి :** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండలాల్లోని పలు గ్రామాల్లో కొందరు కిరాణా, చిన్న దుకాణాలు పెట్టుకుని నిబంధనలకు విరుద్ధంగా, అక్రమంగా మద్యం విక్రయిస్తున్నారు. చిరు వ్యాపారాలు, కూలీ చేసుకుని కుటుంబాలను పోషించుకోవాల్సిన వారిపై బెల్ట్‌షాపుల ప్రభావం చాలా కనబడుతున్నది. తాగుడుకు బానిసైన వారు పనులు మానివేసి ఉదయం నుంచి రాత్రి వరకు బెల్ట్‌షాపుల్లో మద్యం సేవిస్తూ ఉండడంతో వారి కుటుంబాలు వీధిన పడుతున్నాయి. కొన్ని గ్రామాల్లో ఊరి మధ్యలోనే బెల్ట్‌షాపులు ఉండడంతో ఆ దారిలో పోవాలంటే మహిళలు, స్థానికులు భయపడాల్సి వస్తుంది.జిల్లాలో 300 వరకు బెల్ట్‌షాపులు ఆదిలాబాద్ మున్సిపాలిటీ పరిధిలో పలు ప్రాంతాలతో పాటు గ్రామ శివారు ప్రాంతాల్లో బెల్ట్‌షాపులు ఉన్నాయి. పల్లెల్లో సైతం ఈ దుకాణాలు విచ్చలవిడిగా వెలిశాయి. జిల్లాలో 300 వరకు బెల్ట్ దుకాణాలు ఉన్నట్లు తెలుస్తున్నది. గ్రామాల్లో దళారులు వేలం పాట ద్వారా ఈ దుకాణాలను దక్కించుకుంటున్నారు. వేలం పాట డబ్బులను రాబట్టుకోవడంతో పాటు, అక్రమ సంపాదన కోసం మద్యాన్ని ఎక్కువ ధరలకు విక్రయిస్తున్నారు. జిల్లాకు పక్కనే మహారాష్ట్ర ఉండడంతో అక్కడి నుంచి సైతం మందుబాటిళ్లను తీసుకువచ్చి అక్రమంగా విక్రయిస్తున్నారు. బెల్ట్‌షాపుల్లో మద్యం అధిక ధరలను వసూలు చేస్తున్నారు. ప్రతి బాటిల్‌పై రూ.30 నుంచి 40వరకు అదనంగా తీసుకుంటున్నారు. అధిక ధరల ఫలితంగా మద్యం కొనుగోలుదారులు నష్టపోవాల్సి వస్తుంది. అధికారులు తెలిసే ఈ వ్యవహారం జరుగుతుందని స్థానికుల నుంచి ఆరోపణలు వస్తున్నాయి. అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్‌షాపులను తొలగించాలని కోరుతున్నారు.



## బండారి క్రాంతి కిరణ్ ఆర్ జి-3 బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్‌గా నియామకం

**60 మంది యువ కార్మికులు ఏఐటీయుసి యూనియన్‌లో చేరిక**

**కండువా కప్పి ఆహ్వానించిన వాసిరెడ్డి సీతారామయ్య**



**రామగిరి, జూన్ 14 నవభూమి న్యూస్:** కే ఎల్ మహేంద్ర భవన్ నందు శుక్రవారం సాయంత్రం నిర్వహించిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం ఘనంగా జరిగింది. ఆర్జీ 3 బ్రాంచ్ సెక్రటరీ కామ్రేడ్ ఎం ఆర్ సి రెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. ముఖ్య అతిథులుగా వేజ్ బోర్డు సభ్యుడు, యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, డిప్యూటీ జనరల్ సెక్రటరీ వైవి రావు, ఎస్ ఆర్ పి బ్రాంచ్ నుంచి బాజీ సైదా, సిపిఐ సెక్రటరీ గోవర్ధన్, సెంట్రల్ సెక్రటరీ జూపాక రామచందర్, అసిస్టెంట్ సెక్రటరీ డిటి రావు పాల్గొన్నారు.ఈ సమావేశంలో ఏఎల్పి మైన్ నుండి బండారి క్రాంతి కిరణ్ ఆధ్వర్యంలో 60 మంది యువ కార్మికులు ఏఐటియుసి యూనియన్‌లో చేరారు. వారిని ఘనంగా సన్మానించిన వాసిరెడ్డి సీతారామయ్య కండువా కప్పి స్వాగతించారు. అలాగే క్రాంతి కిరణ్‌ను ఆర్.జి.3 బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్‌గా నియమించామని యూనియన్ ప్రకటించింది. ఈ సందర్భంగా సీతారామయ్య మాట్లాడుతూ, రాబోయే రోజుల్లో యూనియన్ బలోపేతం కోసం యువ కార్మికులు నాయకత్వం వహించాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో పిట్ కార్యదర్శులు వెంకటస్వామి, నక్క రమేష్, ఎస్ ఎన్ పి సి నుండి రాజేందర్, ట్రెజరర్ వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు. అన్ని గనుల డిపార్ట్మెంట్ల కమిటీలు, కార్యకర్తల సమన్వయంతో ఈ సమావేశం విజయవంతంగా ముగిసింది.

## దోతి గూడెం ప్రాథమిక పాఠశాలలో అక్షరాభ్యాసం



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి జూన్ 14 :**భూదాన్ పోచంపల్లి మండలంలోని దోతిగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురువారం విద్యార్థులకు ఉపాధ్యాయులు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు శంభు లింగారెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ముద్దం పారిజాతతో కలిసి విద్యార్థుల చేత అక్షరాభ్యాసానీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు పంచాయతీ కార్యదర్శి నరేష్ కుమార్, ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు.

## దీర్ఘ కాలిక కేసులను లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవాలి

**అదనపు జిల్లా జడ్జి వేణు 214 కేసుల పరిష్కారం**






**మిర్యాలగూడ నవభూమి జూన్ 14:-** దీర్ఘకాలికంగా న్యాయస్థానాల్లో పెండింగ్ లో ఉన్న కేసులను రాజీ మార్గం ద్వారా పరిష్కరించుకోవాలని మిర్యాలగూడ ఐదో అదనపు జిల్లా జడ్జి జి.వేణు అన్నారు. శనివారం స్థానిక కోర్టు సముదాయంలో జరిగిన జాతీయ లోక్ అదాలత్ ను ప్రారంభిస్తూ ఆర్థిక, మానసిక వ్యయ ప్రయాసలు తగ్గి నచ్చుకునేందుకు ఇరు పక్షాలు రాజీ పడి కేసులను పరిష్కరించుకోవాలని ఆయన కోరారు. లోక్ అదాలత్ లో పరిష్కారం అనంతరం ఏ కోర్టుకు వెళ్లే అవకాశం లేదని ఇదే తుది తీర్పు అని ఆయన తెలిపారు. కేసుల్లో ఉన్న ప్రజలు లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని, ప్రశాంతంగా జీవనం గడపాలని కోరారు. అనంతరం అదనపు జిల్లా జడ్జి కోర్టులో న్యాయమూర్తి వేణు, సబ్ కోర్టులో సీనియర్ సివిల్ జడ్జి సుజయ్ కుమార్, జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి పవన్ కుమార్ లు లోక్ అదాలత్ నిర్వహించి 214 సివిల్, క్రిమినల్, పిఎల్సి, బ్యాంకు కేసులను పరిష్కరించారు. కార్యక్రమంలో డిఎస్పి కె.రాజశేఖరరాజు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నేతి సత్యనారాయణ, ఎ.భూపతిరెడ్డి, ఎపిపి సుధాకర్, న్యాయవాదులు రాంబాబు, ఎండి. ఇబ్రాహీం, కొంక వెంకన్న, ఆర్.భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

